

## దుద్దిల్ల శ్రీపాద రావు స్ఫూర్తి ప్రదాత

- జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్

6వ పేజీలో...

ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



వార్త

సోమవారం 03, మార్చి 2025 16 పేజీలు

### కార్మిక జీవిత త్యాగాల మీద

# మేం రూ. కోట్లు దండుకుంటాం

## ఇదీ సింగరేణి కాంట్రాక్టర్ల నినాదం

సత్తుపల్లి ఓపెన్‌కాస్ట్‌లో వెలుగు చూసిన భారీ కుంభకోణం

రూ.100 కోట్ల విలువైన సివిల్‌వర్కుల్లో డొల్లతనం

సెయిల్ ఏరియా మైంటెనెన్స్ ఆగిపోయింది

ఈ పర్యవసానం పెను ప్రమాదమంటున్న నిపుణులు

బీటలు వారిన కోల్డ్‌హ్యాడిలింగ్ ప్లాంట్

ఓ కంపార్ట్‌మెంట్‌లో పూర్తిగా నిలిచిన బొగ్గు లోడింగ్

దానికింద పనిచేసే కార్మికుల భవిష్యత్తు ఆందోళనకరం

ఎప్పుడు కూలుతుందో తెలియక భయంతో గడుపుతున్నారు

కోట్ల కమీషన్లు చేతులుమారాయంటున్న యూనియన్లు

కాంట్రాక్టర్‌తో "సివిల్‌విభాగం" కుమ్మక్కు

శ్రామికుల భద్రతను గాలికొదిలేశారు

ఐఐటి నిపుణుల విచారణ ఏమయింది

అమిత్‌షా కు ఫిర్యాదు చేసిన పొంగులేటి






చక్రపు త్రిమూర్తులు/ప్రభాతవార్త సత్తుపల్లి :

సత్తుపల్లి సింగరేణి జెవిఆర్ ఓపెన్‌కాస్ట్ ఆవరణలోకి అడుగిడగానే, కార్యాలయం ముందు ఓ నినాదం కనిపిస్తుంది. "మీ జీవితం-భార్య-పిల్లలు- వీటికన్నా సింగరేణిలో ఉద్యోగమనేదే ప్రధానం, జాతిప్రయోజనాలకోసం ఈభావన ప్రతీ కార్మికునికీ అనివార్యం". ఇది ఆ సైన్‌బోర్డు సారాంశం. అంటే ఇక్కడ విధి నిర్వహణలో ఏం జరిగినా అన్నింటికీ సిద్ధపడి ఉండాలంటూ వారిని మానసికంగా సంసిద్ధుల్ని చేయడమన్నమాట. జాతి ప్రయోజనాలకోసం ఇలాంటి బోధనలు అవసరమే. గనులు., అనుబంధ కార్యకలాపాల్లో ప్రమాదాలు ఎలాగూ తప్పవు కాబట్టి, తెగించి పనిచేయాల్సిందే. ప్రకృతి పరంగా ఎదురయ్యే విలయాలను మానవమాత్రులు అడ్డుకోలేరు. కానీ సింగరేణి కార్మికులు వారి జీవితాలను ఫణంగా పెట్టి, పనిచేయాల్సిన ప్రదేశాల్లో "కాంట్రాక్టర్లే నాసిరకపు నిర్మాణాలు చేపట్టి రూ.కోట్లకు కుక్కుర్తి పడితే" మరి అలాంటి మానవస్వార్ధపూరిత స్ట్రక్చర్ల కింద క్షణమొకయుగంలా బతకడమంటే ఈ పరిస్థితిని ఎలా విశ్లేషించాలి. "కార్మికులారా మీ జీవితాలను త్యాగం చేయండి.,మేం రూ.కోట్లు దండుకుంటామంటూ" మేం పెట్టిన శీర్షిక ఇప్పుడు సరైదేకదా. నిజమే రూ.100 కోట్ల సింగరేణి సొమ్ముతో ఇక్కడి జెవిఆర్ ఓపెన్ కాస్ట్‌లో నిర్మించిన "కోల్డ్ హ్యాడిలింగ్ ప్లాంట్ (సిహెచ్‌పి)" బీటలు వారుతున్నది. వ్యాగన్లలో వేలాది టన్నుల బొగ్గుని లోడ్ చేయడానికి ఈ విభాగమే కీలకం. నిర్మించిన అతి కొద్దికాలానికే ఇంతటి ఘోరం బయటపడటంపై కార్మికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇది పూర్తిగా మానవ స్వార్ధమేనని తేలిపోతున్నది. అత్యంత ప్రాధాన్యతగల ఈ అంశానికి సంబంధించిన వివరాలిలా ఉన్నాయి.

2వ పేజీలో...

16 లో..



## ఓవర్‌లోడ్ కష్టాలు.. తీరేదెన్నడో..?

- వినియోగదారుల కోసం సమ్మర్ యాక్షన్ ప్లాన్..?
- బహుళ అంతస్తుల యజమానులు కనీసం 25 కేవీ విద్యుత్ వాహకాన్ని ఏర్పాటు చేసుకోవాలి
- సీఎండీ చెప్తున్నా పెడచెవిన పెడుతున్న విద్యుత్ అధికారులు

కొత్తగూడెం, మార్చి 2 - ప్రభాతవార్త: రానున్నది వేసవి కాలం... విద్యుత్‌కు డిమాండ్ ఎక్కువగా ఉండే సమయం అది. ప్రతీ ఒక్కరూ విద్యుత్ లేకపోతే ఇళ్లల్లో ఉండలేని రోజులు. ప్రజలకు నాణ్యమైన విద్యుత్ సరఫరా అందించేందుకు, ప్రజలకు ఓవర్‌లోడ్ సమస్య తలెత్తకుండా చూసుకోవాలని ఇప్పటికే ఎన్‌పీడీసీఎల్ సీఎండీ ఆదేశాలు జారీ చేసినా కానీ కిందిస్థాయి అధికారులు ఆచరణలో మాత్రం అమలు చేయడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఈ వేసవిలో కూడా విద్యుత్ ఓవర్‌లోడ్ సమస్య భరించాల్సిందేనా అంటూ ప్రశ్నిస్తున్నారు.

ఎన్‌పీడీసీఎల్ సీఎండీ ఆధ్వర్యంలో ప్రజలకు ఎటువంటి విద్యుత్ ఆటంకాలు కలగకుండా ఓవర్‌లోడ్ సమస్యను అధిగమిస్తున్నామని అధికారులు చెప్తున్నా కానీ ఆచరణలో మాత్రం ఎక్కడా కనిపించడం లేదు. రానున్న వేసవిలో ప్రజలు

2వ పేజీలో...



## తీగలాగారు.. డొంక కదిలింది

### భూములు లేవు... రిజిస్ట్రేషన్లు చేశారు

రియల్ ఎస్టేట్లో.... వ్యాపారుల ముసుగు

నమ్మించి మోసగించారు

నయవంచనకు పాల్పడ్డారు

రెవిన్యూ ఇన్స్పెక్టర్ అశోక్ కుమార్ హస్తం

మోసం చేస్తున్న ముఠాపై కేసు నమోదు

డాక్యుమెంట్లు స్వాధీనం చేసుకున్న పోలీసులు

ఇన్స్పెక్టర్ భాను ప్రకాష్ వెల్లడి

క్రైమ్ ఖమ్మం మార్చి 2, ప్రభాతవార్త; ఖమ్మం నగరంలో మహా మాయగాళ్లు కేటుగాళ్ల కొత్తరకం దందాకు తెర లేపారు, అసలు నకిలీ ధృవీకరణ పత్రాలు సృష్టించి మోసాలకు పాల్పడుతున్నారు, భూమి విక్రయాలు తగడంతో ఈ తరహా దందాకు శ్రీకారం చుట్టారు, అక్ర మార్జనకు అలవాటు పడిన మాయగాళ్లు ఖరీదైన భూములపై కన్నుబడింది, తప్పుడు డాక్యుమెంట్లు సృష్టించి తప్పుడు రిజిస్ట్రేషన్లకు రంగంలో దిగారు, ఈ తరహా మోసం

# కార్మిక జీవిత త్యాగాలమీద మేం కోట్లు దండుకుంటాం

(మొదటి పేజీ తరువాయి..)

### "సిహెచ్‌పి" బీటలు వారింది

రైల్ వ్యాగన్లకు బొగ్గుని లోడ్‌చేయడానికోసమని ఈ "కోల్ హ్యాండ్లింగ్ ప్లాంట్" ని 2022 సంవత్సరం మే నెల్లో పూర్తి చేశారు. యూనిట్ మొత్తానికీ రూ.300 కోట్లకు పైగా వ్యయం కాగా, ఇందులోని మూడు కంపార్ట్‌మెంట్ల సివిల్ పనులకే రూ.110 కోట్లు దాకా బిల్లులు ఎత్తేశారు. దీన్ని "కోల్ స్టోరేజ్ బంకర్" అని కూడా వ్యవహరిస్తారు. గనుల్లో బొగ్గు తవ్వాక అక్కడి నుంచి 5 కిలోమీటర్ల దూరం నుంచి కిష్టారం సమీపంలో నిర్మించిన ఈ యూనిట్‌కి కన్వేయింగ్ సిస్టం ద్వారా సరుకు చేరుకుంటుంది. అక్కడినుంచి వచ్చిన మొత్తాన్నీ ఈ విభాగంలో నిల్వచేసి, బయటినుంచి వచ్చే రైల్ వ్యాగన్లకు వాటిరాకపోకల వేళలకు అనుగుణంగా మానవరహితం గా లోడ్ చేస్తారు. ఇందులో ఉన్న మూడింటికి గానూ ఒక్కో కంపార్ట్‌మెంట్ రోజుకు సగటున 8వేల టన్నుల బొగ్గుని బోగీలకు లోడ్ చేసేలా వాటి సామర్థ్యాన్ని సిద్ధం చేశారు. అంటే ప్రతీ రోజూ ఈ మూడు కంపార్ట్‌మెంట్ల కన్వేయర్లు 24వేల టన్నుల బొగ్గుని బయటికి రవాణా చేయడానికి శ్రమిస్తున్నాయన్నమాట. ఈ యూనిట్‌కి ఇంతటి ప్రాధాన్యత ఉన్నది. సరుకు రవాణాలో ఇదే కీలకం. ఓ ప్రఖ్యాత కంపెనీ దీని నిర్మాణం చేపట్టింది. ఇందాకే చెప్పుకున్నట్లు 2022 లో కన్‌స్ట్రక్షన్‌ని పూర్తిచేసి ఓ ఏడాది కమీషనింగ్ నిర్వహించి, సింగరేణి సంస్థకు అప్పగించారు. ఐతే 2024 సంవత్సరం మార్చి నెలలో ఈ విభాగపు సివిల్ పనుల్లోని నాణ్యతా లోపాలు బయటపడ్డాయి. ఇక్కడ మొత్తం 24 పిల్లర్లు ఉంటే 12నుంచి15 నెంబర్ల పిల్లర్ల మధ్యన స్టోరేజ్‌బంకర్ పై భాగం బీటలు వారి ఈ మార్గంలో రోలింగ్ నిలిచిపోయింది. ఈ పర్యవసానంతో భయపడిపోయి, రోలర్ నెంబర్ 340 నుంచి 369 మధ్యలో సింగరేణి వారు తిరిగి తమ సొంత ఖర్చులతో రెండు వైపులా 12 ఐరన్‌సపోర్టులు అమర్చుకున్నారు. ఈ విభాగం నిట్టనిలువునా కూలితే మొత్తం యూనిట్టే కొలాప్స్ అవుతుంది. అందుకని తారెత్తిపోయారు. గడచిన 10 మాసాలకు పైగా ఇక్కడ పనిచేసే కార్మికులు దీనికింత భయంభయంగా బతుకీడుస్తున్నారు. ఎప్పుడు ఏం జరుగుతుందో అర్థంకావడంలేదు.

### ఇది బ ంకర్ ఫెయిల్యూర్ : తీవ్రంగా పరిగణించాలి

బంకర్ నిర్మాణం ఫెయిలయిందని, దీనికి సింగరేణి సివిల్ విభాగమే పూర్తి బాధ్యత వహించాలని, నాసికరం నిర్మాణాలు జరుగుతుంటే కళ్ళుమూసుక్కూర్చుని అవినీతికి సహకరించిన ఈ డిపార్ట్‌మెంట్ మీద క్రిమినల్ కేసులు పెట్టాలంటూ అటు కార్మిక సంఘాలు, ఇటు బిజెపి అగ్ర నాయకులు పొంగులేటి సుధాకర్‌రెడ్డిలు డిమాండ్ చేస్తున్నారు. సుధాకర్రెడ్డయితే దీనిపై ఏకంగా అమిత్‌షాకే ఫిర్యాదు చేయడం గమనార్హం. మళ్ళీ ఇప్పుడు దీని మరమ్మతులంటూ మరో రూ.కోటి ఖర్చు చేయడానికి సిద్ధపడుతున్నారని, కార్మికుల భద్రతకు వీళ్ళు నిప్పుపెట్టి వాళ్ళ స్వార్థం కోసం నాసిరకం నిర్మాణాలు చేపట్టారని వీళ్ళు తీవ్రంగా ఆరోపిస్తున్నారు. ఇది చాలా తీవ్రమైన సంఘటన. ఇన్నాళ్ళూ బయటికి రాకుండా గుట్టుగా వ్యవహారాన్ని సాగదీశారు. తీరా కార్మిక సంఘాలు వెలుగులోకి తేవడంతో సింగరేణిలోని సివిల్ ఇంజనీర్ల మెడకు చుట్టుకుందిప్పుడు.

### తేలాల్సినవి చాలా ఉన్నాయి

ఈ సంఘటనకు సంబంధించి చాలా అంశాల్లో చిక్కుముడులు విప్పాల్సి ఉంది. బంకర్‌ఫెయిల్యూర్ నేపథ్యంలో హైద్రాబాద్ ఐఐటి నిపుణులు ఇక్కడ విచారణ జరిపారు. వారు తమ నివేదికలో పొందుపరచిన వివరాలేంటో బయటకు రావాలి. అదే విధంగా "సెయిల్ ఏరియా" మీద పెనుభారం పడి, దాని మైంటెనెన్స్ మూలపడి చాలా రోజులయినట్లు తెలుస్తున్నది. ఇదే నిజమైతే మొత్తం సెయిల్ ఏరియా లేచి పోయి, సత్తుపల్లి పట్టణానికే ముప్పు తప్పదనే ఆందోళనకర వార్తలు వినిపిస్తున్నాయి. వాటిలో నిజమెంత. సెంట్రల్ మైన్ ప్లానింగ్ అండ్ డిజైన్ (సిఎంపిడిఐ) వారిచ్చిన దాని ప్రకారం ఈ హ్యాండ్లింగ్ ప్లాంట్ నిర్మించారు. అసలు అందులో సూచించిన ప్రమాణాలకనుగుణంగానే ఇది పూర్తి చేశారా లేదా అనేది కూడా ఉన్నతస్థాయి విచారణ జరిపించాల్సి ఉండగా, ఇప్పటిదాకా మరి సంస్థ ఆదిశగా అడుగులు వేసిన దాఖలాలు కనిపించడంలేదు.

ఇంతటి పెను విపత్తుకు కారణమైన సింగరేణి "సివిల్ విభాగానికి" అసలు నిద్ర ఎలా పడుతున్నది ? ఇప్పటిదాకా వీళ్లమీద ఏదేని చర్యలు తీసుకున్నారా లేదా ? లేకపోతే ఎందుకు తాత్సారం చేశారు ? కనీసం షోకాజ్‌నోటీసైనా ఇచ్చారా ? ఇవ్వకపోతే అందుకు కారణమేంటి ? ఒకవేళ ఇచ్చిఉంటే వారి సమాధానమేంటి ? ఈ పర్యవసానం కేవలం సింగరేణి సంస్థకో, కాంట్రాక్టర్‌కో, కార్మికులకో సంబంధించింది కాదు సత్తుపల్లి ప్రజల భద్రతది కూడా. అంతకు మించి ఇన్నికోట్ల సొమ్ములు వీళ్ళ సొంత ఆస్థులు కాదు. అందువల్ల ఈ నాసిరకపు నిర్మాణంలో పాలుపంచుకుని కోట్లు దండుకున్న ప్రతీ ఒక్కరూ ప్రజలముందు నిలబడి సమాధానం చెప్పితీరాలి. రేపటినుంచీ మరిన్ని ఆసక్తికర అంశాలను వెల్లడించడం జరుగుతుంది.

# శాస్త్రీయ ఆలోచనలు పెరగాలి

## పదేళ్లుగా మూఢనమ్మకాలు పెరిగాయి

## వీటికి వ్యతిరేకంగా కార్యకర్తలు పని చేయాలి

## జెవివి ఆవిర్భావ దినోత్సవ సదస్సులో కెఎల్ కాంతారావు




**ఖమ్మం, కల్చరల్ మార్చి 2 ప్రభాత వార్త:** సమాజంలో శాస్త్రీయ ఆలోచనలు పెరిగేందుకు జెవివి కార్యకర్తలు కృ షి చేయాలని జనవిజ్ఞాన వేదిక మాజీ రాష్ట్ర అధ్యక్షులు కెఎల్ కాంతారావు పేర్కొన్నారు. ప్రపంచీకరణ దుష్ఫలితాల వల్ల మనిషిలో అభద్రతా భావం పెరిగిందని, దీంతో మూఢనమ్మకాల వైపు పయనిస్తున్నాడని అన్నారు. అందుకే మూఢనమ్మకాల నిర్మూలనకు పని చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. జనవిజ్ఞాన వేదిక అవతరణ దినోత్సవం సందర్భంగా ఆదివారం ఖమ్మంలోని జెడ్పీ మీటింగ్ హాల్‌లో సదస్సు జరిగింది. జిల్లా అధ్యక్షులు వి.మోహన్ అ ధ్యక్షతన జరిగిన సదస్సులో కెఎల్ కాంతారావు మాట్లాడుతూ పదేళ్లుగా మతోన్మా దశక్తులు మూఢనమ్మకాలను పెంచుతున్నాయన్నారు. సాక్షాత్తూ పాలకులే వీటిని పెంచే పనిలో ఉండడం విచారకరమన్నారు. చెప్పింది రుజువు చేసేది సైన్స్ మా త్రమేనన్నారు. మనిషి మనుగడకు, అభివృద్ధికి సైన్స్ దోహదం చేస్తుందన్నారు. ప్రశ్నించే తత్వాన్ని సైన్స్ నేర్పు తుందన్నారు. అందుకే అందరూ శాస్త్రీయ దృ క్పథాన్ని అలవర్చుకోవాలన్నారు. ప్రజల్లో అవగాహన పెంచేందుకు జెవివి చేస్తు న్నకృషి అభినందనీయమన్నారు. రానున్న రోజుల్లో జెవివి పాత్ర పెరిగిందని, కొ త్తకార్యకర్తలను తయారు చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. జెవివి రాష్ట్ర ఉ పాధ్యక్షులు అలవాల నాగేశ్వరరావు మాట్లాడుతూ జిల్లాలో జనవిజ్ఞానవేది కచేపట్టిన కార్యక్రమాలను వివరించారు. 1990లో అకడమిక్ కమిటీ ఏర్పడి నతర్వాత నిర్వహించిన స్తంభాద్రి బాలమేళా కార్యక్రమం అందరినీ ఆలోచిం పచేసిందన్నారు. 1994లో ఢిల్లీలో జరిగిన నేషనల్ బాల మేళాలో జిల్లా నుండి ముగ్గురు పాల్గొన్నారని, ఇదొక చారిత్రక కార్యక్రమమని అన్నారు. మన బడి కార్యక్రమం ద్వారా బడికి వెళ్లని వారు, బడిని మానేసిన వారికి రాత్రి పూ టబడులు నిర్వహించి 400 మంది విద్యార్థులను ఏడో తరగతి కామన్ పరీక్షలు రాసేలా చేశామన్నారు. సంచారక్ ప్రయోగశాల కార్యక్రమాన్ని ఖమ్మం జిల్లాలో నాలుగన్నరేళ్లుగా నిర్వహించామన్నారు. జూలూరుపాడు మండలంలో సంచా రగ్రంథాలయాన్ని రెండేళ్ల పాటు నిర్వహించామన్నారు. ఇంకా అక్షరాస్యతా ఉద్యమం, సారా వ్యతిరేక ఉద్యమంలో జెవివి చురుకుగా పాల్గొందన్నారు. జెవివి కార్యక్రమాలు తెలుసుకున్న నాటి గవర్నర్ కృష్ణకాంత్ ఖమ్మం వచ్చినప్పుడు నాయకులను పిలిపించుకుని మాట్లాడారని, ఇదెంతో గౌరవాన్ని తెచ్చిందని అన్నారు. 73, 74 రాజ్యాంగ సవరణలపై స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులకు శి క్షణ ఇచ్చామన్నారు. దాశరథి జయంతోత్సవాలను ఘనంగా నిర్వహించామని, ఈ సందర్భంగా కవి సమ్మేళనం ఏర్పాటుచేసి వచ్చిన కవితలతో సంకలనం తీసశామన్నారు. ఆడపిల్లను పుట్టనిద్దాం, ఎదగనిద్దాం, చదవనిద్దా అనే నినాదం తో అనేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించామన్నారు. జీవపరిణామ సిద్ధాం తంపై సెమినార్లు ఏర్పాటు చేశామన్నారు. విద్యార్థుల కోసం చెకుముకి పత్రికను నిర్వహిస్తున్నామని, ప్రతి ఏటా బాలల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీసేందుకు చెకుముకి సంబరాలు నిర్వహిస్తున్నామని అన్నారు. జెవివి పూర్వపు రాష్ట్ర అధ్యక్షులు కట్టా సత్యప్రసాద్ మాట్లాడుతూ శాస్త్రీయ దృక్పథం పెరిగేందుకు విస్తృతంగా కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. తొలుత జెవివి మొదటి కన్వీనర్ వాసిరెడ్డి మల్లిఖార్జున్‌రావు జెండావిష్కరణ గావించారు. అనం తరం ప్రారంభమైన సభ వంజాకు లక్ష్మీనారాయణ సంతాప తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. సభలో జెవివి నాయకులు ప్రతాప్, పొత్తూరి సీతారామారావు, దేవేంద్ర, మధు తదితరులు తమ అనుభవాలను పంచుకున్నారు. ఇంకా ఈ సభలో జిల్లా గౌరవాధ్యక్షులు మల్లెంపాటి వీరభద్రరావు, మచ్చా సూర్యనారా యణ, వంజాకు లక్ష్మీనారాయణ, రాష్ట్ర ఆడిట్ కమిటీ కన్వీనర్ టి.శివన్నారాయణ, సమత కన్వీనర్ కె.రాములమ్మ, జెవివి ప్రారంభ సభ్యులు ఝాన్సీ కుమారి, జెవివి జిల్లా ప్రధాన కార్యదర్శి కె.రామారావు తదితరులు పాల్గొన్నారు.

# తీగలాగారు.... డొంక కదిలింది

(మొదటి పేజీ తరువాయి..)

ఖమ్మం నగరం మధుర నగర్ ప్రాంతానికి చెందిన షేక్ బడే సాహెబ్, చింతకాని మండలం పాతర్లపాడు కు చెందిన కొత్తపల్లి వెంకటేశ్వర్లు సహా ముగ్గురు పై కేసు నమోదు చేశారు, ఒకవైపు తప్పుడు రిజిస్ట్రేషన్ డాకుమెంట్లకు రుణాలు ఇప్పిస్తూ రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్న ఈ దందా నుంచి పోలీసులు డాక్యు మెంట్లుసైతం స్వాధీనం చేసు కు, పోలీసులు తీగ లాగడంతో డొంకంతా కదిలింది, ఇదిలా ఉండదా కొత్త రకం దందా వ్యవహారంలో అన్ని కోణాల్లో లోతుగా విచారణ సాగుతుందని ఇన్స్పెక్టర్ రడం భాను ప్రకాష్ పత్రికలకు వెల్లడించారు

# ఖమ్మం మున్సిపల్ కార్మికులను ఘనంగా సన్మానించిన సమాజిక సమరత వేదిక

**ఖమ్మం కార్పొరేషన్ మార్చి 2 ప్రభాతవార్త**

అహల్య భాయ్ హోల్కర్ త్రిశతాబ్ది జయంతి ఉత్సవాల్లో భాగంగా సామాజిక సమరత వేదిక ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో 300 కుటుంబాల జంటలతో కుటుంబ సమ్మేళనం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సంఘం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కన్వీనర్ శ్రీ ఉప్పాల ప్రసాద్ గారు. హాజరయ్యారు. ఈ కార్యక్రమ నిర్వాహకులు మండడపు ప్రభాకర్ రెడ్డిగారి అధ్యక్షతన జరిగిన సభలో ప్రసాద్ గారు మాట్లాడుతూ సామాజిక సమరత మూర్తులను ఆదర్శంగా తీసుకుని చేపట్టే ఈ కార్యక్రమాలు అన్ని జిల్లాల్లో ప్రతి సంవత్సరం ఘనంగా నిర్వహించడం జరుగుతుందన్నారు. కుల,మత తారతమ్యాలు లేని సమాజస్థాపనకు ఎందరో సమరతామూర్తులు త్యాగాలు చేశారన్నారు. అనంతరం గత మున్నేరు వరదల సమయంలో ఎంతో ఓర్పుతో ముంపుప్రాంతమైన న్దసలాపురం ప్రాంతంలో అహర్నిశలు శ్రమించి ముంపు ప్రభావితప్రజలకు తమ సేవలను అందించినదుకుగాను ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ 16వ డివిజన్ కార్మికులను ప్రసాద్ గారి చేతులమీదుగా సామాజిక సమరత వేదికపై ఘనంగా సత్కరించి,సన్మానించారు ఈ వేదికపై తమసేవలను గుర్తించి సన్మానించినదుకు,సన్మాన కార్యక్రమం నిర్వాహకులు మందడపు ప్రభాకర్ రెడ్డి కార్మికులు కృత్ఙ్నతలు తెలిపారు.

# విద్యార్ధులు పట్టుదలతో అనుకున్న లక్ష్యాలను సాధించాలి

## రెజొనెన్స్ శ్రీనగర్ లో విద్యార్థుల వీడ్కోలు వేడుకలో ట్రాఫిక్ ఏసిపి శ్రీనివాసులు

**ఖమ్మం విద్యా విభాగం మార్చి 2, ప్రభాత వార్త:**




స్థానిక శ్రీనగర్ కాలనీలోని రెజొనెన్స్ స్కూల్ 10 వ తరగతి విద్యార్థుల వీడ్కోలు వేడుక పిల్లల నృత్యాలు, ఆట పాటలు, కేరిం తలతో గురువుల ఆశీస్సుల నడుమ అంగరంగ వైభవంగా జరిగింది. ఈ వేడుకకు ముఖ్య అతిథులుగా ఖమ్మం ట్రాఫిక్ ఏసిపి బి.శ్రీనివాసులు, రెజొనెన్స్ స్కూల్ డైరెక్టర్స్ కొండా శ్రీధర్ రావు , కొండా కృష్ణవేణి పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకను ప్రారంభించారు. ఈ వేడుకలో బి.శ్రీనివాసులు, అసిస్టెంట్ కమీషనర్ ఆఫ్ పోలీస్, మాట్లాడుతూ విద్యార్థులు పట్టుదలతో అనుకున్న లక్ష్యాలను సాధించాలని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని పిల్లలలో స్ఫూర్తిని కలిగించే సందేశాన్ని ఇచ్చారు. స్కూల్ డైరెక్టర్ కొండా శ్రీధర్‌రావు మాట్లాడుతూ 10వ తరగతి విద్యార్థులకు వీడ్కోల్లును అందిస్తున్న 9వ తరగతి విద్యార్థులను అభినందిస్తూ 10వ తరగతి విద్యార్థులు చక్కటి ప్రణాళికతో చదవాలంటూ చక్కగా పరీక్షలకు సిద్ధం చేసిన ఉపాధ్యాయ బృందాన్ని అభినందిచారు. విద్యార్థులు నిబద్ధత, క్రమశిక్షణ, అవగాహన, చిత్తశుద్ధి మరియు సృజనాత్మకత వంటి నైపుణ్యాలను కలిగి ఉపాధ్యాయులు చెప్పే విషయాలను పరిశీలిస్తూ, తార్కిక ఆలోచనలతో జ్ఞానాన్ని పొందుతూ మంచి మార్కులతో అందరూ 10వ తరగతిలో మంచి మార్కులను సాధించాలని ఆకాంక్షించారు. స్కూల్ డైరెక్టర్ కొండా కృష్ణవేణి మాట్లాడుతూ.. ప్రతి విద్యార్థి పట్టుదలతో అనుకున్న లక్ష్యాన్ని చేరాలంటే తనలోని చెడు అలవాట్లకు వీడ్కోలు చెప్పాలని, తల్లిదండ్రుల మాటలను గౌరవించాలని చెప్పారు. 10వ తరగతి విద్యార్థులు మంచి మార్కులు సాధించాలని వారిని ఆశీర్వదించారు. ఈ వేడుకలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు భోదనేతర సిబ్బంది పాల్గొన్నారు.

# కేజీబివి విద్యార్థినిలకు పరీక్ష సామగ్రి పంపిణీ

**-విద్యాలయానికి 36ఫ్యాన్‌ల వితరణ**

బయ్యారం,మార్చి 2,ప్రభాతవార్త:

డెమోక్రటిక్ స్టూడెంట్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో రాజకీయవేత్త డాక్టర్ వివేక్ సహకారంతో బయ్యారం మండలకేంద్రంలో ఉన్న కస్తుర్బా బాలికల పాఠశాల, ఇర్సులాపురం ఆశ్రమ పాఠశాల విద్యార్థులకు పరీక్ష సామాగ్రి ప్యాడ్‌లు, పెన్నులను అందజేశారు. డిఎస్ఎఫ్ఐ నాయకుడు గుగులోతు సూర్యప్రకాష్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో డాక్టర్ వివేక్ పాల్గొని మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత చదువులు చదువుకొని ఉద్యోగ అవకాశాలు పొందాలన్నారు. విద్యార్థులకు ఎలాంటి సమస్య ఉన్నా తమ వంతు సహకారం చేస్తామన్నారు. అదేవిధంగా విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో ఉన్న



సమస్యలపై త్వరలో జిల్లా కలెక్టర్‌ను కలసి సమస్యలు పరిష్కారం అయ్యేవిధంగా కృషిచేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో డిఎస్ఎఫ్ఐ రాష్ట్ర నాయకులు శాంతికుమార్, సాయికుమార్, శ్రీకాంత్, ఎల్‌హెచ్‌పిఎస్ రాష్ట్ర అధ్యక్షుడు భీమానాయక్, సోమన్న, రంగన్న, కిసాన్ పరివార్ ఆయా మండలాల ఇంచార్జ్‌లు విష్ణునాయక్, శివవర్మ, వెంకటేశ్వర్లు, రామ్మూర్తి, శ్రీనివాస్, లక్ష్మణ్, బయ్యారం మండల డిఎస్ఎఫ్ఐ నేతలు దేవెందర్, వినయ్, చరణ్, తరుణ్, విష్ణు, పూర్ణేష్‌రెడ్డి, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## పాత పెన్షన్ విధానాన్ని అమలుపరుచాలి

**-యుద్ధబేరి సభకు వెళ్లిన**

**మానుకోట ఉపాద్యాయ సంఘం నాయకులు**

మహబూబాబాద్ అగ్రికల్చర్,మార్చి 2,ప్రభాతవార్త:



సిపిఎస్, యుపిఎస్ విధానాన్ని వెంటనే రద్దు పరిచి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్దరించాలని టిఎస్సిపిఎస్‌ఈయు రాష్ట్ర అధ్యక్షులు స్థితప్రజ్ఞ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్, ఎడిగి నరేష్‌లు కోరారు. పాతపెన్షన్ పునరుద్ధరణపై హైద్రాబాద్‌లోని ధర్నాచౌక్‌లో ఏర్పాటు చేసిన యుద్ధబేరి ధర్నాకు మహబూబాబాద్ నుండి భారీసంఖ్యలో ఉపాద్యాయులు తరలివెళ్లారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు మాట్లాడుతూ ఏప్రిల్ 1న బ్లాక్‌డేగా, మే 1న ఛలో డిల్లీ కార్యక్రమం చేపడుతామని, సెప్టెంబర్ 1న రాష్ట్ర వ్యాప్తంగా లక్ష కలాల కవాతు నిర్వహిస్తున్నామన్నారు. రాష్ట్ర కార్యదర్శి ఎస్.కె మోబీన్ అహ్మద్, అవునూరి రవి, ప్రచార కార్యదర్శి శ్రీకాంత్‌నాయక్, జిల్లా అధ్యక్షులు నాగముణి, ప్రధాన కార్యదర్శి లక్ష్మికాంత్, రఫి, రవీందర్‌నాయక్, సింగు రమేష్ పాల్గొన్నారు.

## ఘనంగా మాదిగ అమరవీరుల దినోత్సవం

మహబూబాబాద్ టౌన్,మార్చి 2,ప్రభాతవార్త:

మాదిగ అమరవీరుల సందర్భంగా ఆదివారం జిల్లా పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జినుక స్వామి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎమ్మార్పిఎస్ జాతీయ కార్యదర్శి కొంద్ర ఎల్లయ్య మాట్లాడుతూ ఎమ్మార్పిఎస్ రాష్ట్ర అధ్యక్షులు మేడి పాపయ్య, రాష్ట్ర వర్కింగ్ ప్రసిడెంట్ కేదాసి మోహన్‌ల ఆదేశాల మేరకు ఎస్సీ వర్గీకరణ అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని నిర్వహించామన్నారు. ఎస్సీ వర్గీకరణ పోరులో అమరులైన వారికి ప్రత్యేకంగా నివాళులు అర్పించారు. వారి పోరాటం, రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిల చొరవతో ఎస్సీ వర్గీకరణ సాద్యమైందన్నారు. అన్ని మాదిగ పల్లెల్లో సంబురాలు జరుపుకోవాలన్నారు. రాబోయే రోజుల్లో ఎమ్మార్పిఎస్ రాష్ట్ర కమిటీ జాతి అభివృద్ధి కోసం తీసుకునే నిర్ణయాలు అందరం పాటించాలని సూచించారు. పులి శ్రీను, సిహెచ్ రాధ, కుక్కల సుధారాణి, ఎల్లయ్య, బాలరాజు, ఉపేందర్, క్రాంతి, ప్రవీణ్, రాజు, భాస్కర్, లచ్చయ్య, నవీన్, వెంకటయ్య, సంధ్య, అరుణ, వీరభద్ర, పద్మ, ఎల్లమ్మ, పద్మ, నాగమణి పాల్గొన్నారు.



## ఏడిఎంఎస్‌పై అసత్య ప్రచారాలు చేయెద్దు

**-1500షోరూమ్‌లతో దూసుకపోతున్న సంస్థ**

**-మరిపెడ డిస్ట్రిబ్యూటర్ రహిమోద్దిన్**

మరిపెడ,మార్చి 2,ప్రభాతవార్త:





ఏడిఎంఎస్ సంస్థపై కావాలని కొంతమంది దుష్ప్రచారం చేస్తున్నారని అలాంటి వారిని సహించేది లేదని ఏడిఎంఎస్ మరిపెడ డిస్ట్రిబ్యూటర్ రహీమోద్దిన్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. వారు మాట్లాడుతూ కాలుష్యాన్ని నియంత్రిస్తూ పర్యావరణాన్ని కాపాడుతూ దేవంలోనే 1500షోరూమ్‌లతో ఏడిఎంఎస్ సంస్థ మార్కెటింగ్ రంగంలో దూసుకెళ్తున్న తరుణంలో సంస్థ ఎదుగుదలను ఓర్వలేని ఇతర ఎలక్ట్రిక్ బైక్ కంపెనీలు తప్పుడు సమాచారాన్ని ప్రచారం చేస్తున్నారన్నారు. ఏడిఎంఎస్ ప్రభుత్వ ఆమోదిత సంస్థ అని ప్రతి ఒక్కరు గమనించాలన్నారు. సంస్థ సుమారు 500కోట్ల టర్నోవర్‌తో ఎలక్ట్రిక్ ఈబైక్‌ల రంగంలో దూసుకపోతుందన్నారు. 18రకాల లైసెన్స్‌లు ఉన్న ఏకైక కంపెనీ ఏడిఎంఎస్ అని ఎవరు అధైర్యపడొద్దని సూచించారు.

# ఘనంగా తెప్పోత్సవం

కురవి,మార్చి 2,ప్రభాతవార్త:

భద్రకాళి సమేతవీరభద్రస్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా శనివారం రాత్రి తెప్పోత్సవ కార్యక్రమాన్ని కురవి పెద్దచెరువులో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారి, స్వామివారి ఉత్సవ మూర్తులను గ్రామ పురవీదుల గుండా ఊరేగింపుతో కేరళ కళాకారుల నృత్యాల నడుమ కురవి పెద్ద చెరువు వద్దకు తీసుకెళ్లారు. అక్కడ ప్రత్యేక పూజలు నిర్వహించి అందంగా అలంకరించిన హంసవాహనంలో ఉత్సవమూర్తులను ఏర్పాటు చేసి విహరింపజేస్తూ సాంబార్ మారే యాత్ర నిర్వహించారు. లైట్లు అన్ని ఆఫ్‌చేసి పెద్తఎత్తున పెల్చిన భాణాసంచా భక్తులను ఆకట్టుకుంది. అత్యంత వైభవంగా నిర్వహించిన ఈ వేడుకలను వీక్షించేందుకు భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ వంశపారంపర్య అర్చకులు పెనుగొండ అనిల్‌కుమార్, పెనుగొండ రమేష్, విగ్నేష్, విజయ్, అభిలాష్, డి.విజయ్ తేజ శర్మ, వేద పండితులు బాలకృష్ణ, శ్రీకాంత్, ఆలయ ఈవో సత్యనారాయణ, చైర్మన్ కొర్ని రవీందర్‌రెడ్డి, ధర్మకర్తలు బాలగాని శ్రీనివాస్‌గౌడ్, చిన్నం గణేష్, దొంగల జానార్ధన్, పలువురు ధర్మకర్తలు, భక్తులు పాల్గొన్నారు.



# నేరాలు-దారుణాలు

## రామిరెడ్డి గోపాల్‌రెడ్డి పర్యటన



తల్లాడ, మార్చి 02, ప్రభాతవార్త

తెలంగాణ అగ్రికల్చర్ ఫార్మసీ వెల్ఫేర్ కమీషన్ డైరెక్టర్ రామిరెడ్డి గోపాల్‌రెడ్డి తల్లాడ పర్యటనలో భాగంగా కొత్తగూడెం రూట్‌లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంను సందర్శించి తల్లాడ మండల రాజకీయ పరిణామాల గురించి తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాపా సుధాకర్‌ని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో వారి వెంట తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు గొడుగునూరి శ్రీనివాసరెడ్డి, అంజయ్య భూక్య, బ్రహ్మారెడ్డి, పాపారావు, జమాల్ తదితరులు పాల్గొన్నారు.

## రుద్రాక్ష బ్రహ్మంను పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు



తల్లాడ, మార్చి 02, ప్రభాతవార్త

మండల పరిధిలోని బిల్లుపాడు గ్రామానికి చెందిన మాజీ ఎంపిటిసి రుద్రాక్ష బ్రహ్మంను కాంగ్రెస్ పార్టీ నాయకులు రాయల రాము ఆదివారం పరామర్శించారు. బ్రహ్మం గుండెకు బైపాస్ సర్జరీ కావడంతో ఆయన్ను మర్యాదపూర్వకంగా కలిసి పరామర్శించారు. ఈ సందర్భంగా ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకుని త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు అయినాల నరసింహారావు, పలువురు గ్రామస్థులు పాల్గొన్నారు.

## మిర్చి రైతుల ధర్నాను జయప్రదం చేయండి



తల్లాడ, మార్చి 02, ప్రభాతవార్త

ఈనెల 3వ తేదీన కలెక్టరేట్ వద్ద జరిగే మిర్చి రైతుల ధర్నాను జయప్రదం చేయాలని రైతు సంఘం జిల్లా కమిటి సభ్యులు శీలం సత్యనారాయణరెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం మండల పరిధిలోని కేశవాపురం గ్రామంలో తల్లాడ మండల కమిటి ఆధ్వర్యంలో మిర్చి కల్లాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ధర్నాలో రైతులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మన్నేపల్లి రామారావు, దేవబత్తిని రాజారావు, నారికొండ శ్రీనివాసరావు, పాటిబండ్ల సత్యనారాయణ, వడ్లమూడి వెంకటేశ్వరరావు, అడపాల శ్రీనివాసరావు, నారికొండ నరసింహారావు, పాటిబండ్ల కృష్ణారావు, కంభంపాటి వేణు తదితరులు పాల్గొన్నారు.

# స్నేహితుడి కుటుంబానికి అండగా యువత

**-మృతుని కుటుంబానికి రూ.లక్ష ఆర్థిక సహాయం**

**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :**

ఊహించని విధంగా అకస్మాత్తుగా మృత్యువాత పడ్డ ఒక స్నేహితుడి కుటుంబానికి దుమ్ముగూడెం యువత అండగా నిలిచి ఆ కుటుంబానికి రూ.లక్ష ఆర్థిక సహాయాన్ని అందించి మేము ఉన్నామంటూ ఆ కుటుంబానికి ధైర్యం కల్పించింది. వివరాలలోకి వెళితే... దుమ్ముగూడెం మండలంలోని మంగవాయిబాడువా గ్రామానికి చెందిన కల్లూరి చరణ్‌బాబు (36) అనే యువకుడు ఫిబ్రవరి 20వ తేదీన గుండెపోటుతో అకస్మాత్తుగా మృతిచెందారు. క్రికెట్ క్రీడాకారుడు, క్రికెట్ ప్రేమికుడు అయిన చరణ్ మృతి, అతని స్నేహితులను, క్రీడాకారులను దిగ్భ్రాంతికి గురి చేసింది. ప్రతి ఒక్కరితో చనువుగా, మంచిగా మాట్లాడుతూ, అందని లోకానికి వెళ్ళిన చరణ్ కుటుంబం అతని మృతితో దిక్కుతోచని పరిస్థితుల్లో ఉండడం అందరిని బాధిస్తుంది. మృతుడు చరణ్‌కు భార్య, ఇద్దరు సంతానం ఉన్నారు. అందులో ఇద్దరు సంతానం చిన్న వయస్స కలిగి ఉండడంతో ఆ కుటుంబానికి అండగా నిలవాలనే అతని స్నేహితులు, యువత భావించి సోషల్ మీడియా ద్వారా వివరాళాలు సేకరించింది. సేకరించిన రూ.85వేల నగదుతో పటు మృతుడు చరణ్‌తో 10వ తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థులు రూ.10వేలు, యలమంచి సీతారామయ్య ట్రస్ట్ ప్రతినిధి యలమంచి శ్రీనివాబాబు ఇచ్చి రూ.5వేలతో కలిసి మొత్తం రూ.5లక్ష నగదును ఆదివారం చరణ్‌కుటుంబసభ్యులకు అందించారు. కుటుంబానికి అన్ని విధాల అండగా ఉంటామని, పిల్లల చదువులకు సహాయ సహాకారాలు అందిస్తామని యవత ఆ కుటుంబానికి భరోసా ఇచ్చింది. అనంతరం చరణ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో దుమ్ముగూడెం మండల యువత తెల్లం హరికృష్ణ, కుంజా రఘు, గోసుల వెంకట్, కల్లూరి సుమన్, బొల్లె రాంబాబు, యడ్ల శివ, హేమంత్, బాషం సందీప్‌కుమార్, తోట రమేష్, ఉబ్బ శివ, సోందె రమేష్, సోయం గోవింద్, మైయితా హరి, రోహిత్, చిరంజీవి, కొమరం శివ తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యువజన అధ్యక్షులు చరణ్ రెడ్డి జన్మదిన వేడుకలు

**బూర్గంపహాడ్ ,మార్చి 3,ప్రభాతవార్త:**

పినపాక నియోజకవర్గం యువజన నాయకులు ఎడమకంటి సుధాకర్ రెడ్డి నేతృత్వంలో ఆదివారం హైదరాబాద్ ఎల్బీనగర్ నందు వేద పండితుల ఆశీర్వాదం తో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యువజన అధ్యక్షులు జక్కిడి శివచరణ్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శివ చరణ్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి యువ కాంగ్రెస్ నాయకులు కృషి చేయాలని తెలిపారు. తన పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరిపించిన సుధాకర్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలియజేసారు. పినపాక నియోజకవర్గం లో యువత కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి కృషి చేయాలన్నారు. రానున్న రోజుల్లో యువతకు కాంగ్రెస్ పార్టీలో మంచి స్థానం లభిస్తుందని కష్టపడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ సోషల్ మీడియా కోఆర్డినేటర్ దునుకు రాము,నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



# ఉత్సాహంగా వాలీబాల్ పోటీలు

**-దుమ్ముగూడెం పోలీసుల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పోటీలలో ఉత్సాహంగా పాల్గొంటున్న యువకులు**

**-నేడు టోర్నమెంట్ ఫైనల్ మ్యాచ్**

**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :**

దుమ్ముగూడెం పోలీసు శాఖ ఆధ్వర్యంలో మండల పరిధిలోని



ములకపాడు గ్రామం వద్ద నిర్వహిస్తున్న వాలీబాల్ పోటీలు ఉత్సాహంగా జరుగుతున్నాయి. ఫిబ్రవరి 28వ తేదీన జిల్లా ఎస్పీ రోహిత్‌రాజ్, ఓఎస్డీ పరితోష్ పంకజ్, భద్రాచలం ఏఎస్పీ విక్రాంత్‌కుమార్‌సింగ్‌లు మండల స్థాయి వాలీబాల్ పోటీలను ప్రారంభించారు. గత మూడు రోజులుగా ములకపాడు క్రీడామైదానం వద్ద జరుగుతున్నా వాలీబాల్ పోటీల్లో మండలంలోని అనేక గ్రామాలకు చెందిన యువత ఉత్సాహంగా పాల్గొన్నారు. ఇదిలా ఉండగా సోమవారం ఫైనల్ మ్యాచ్ జరుగుతుండడంతో క్రీడాకారులు, క్రీడాభిమానులు అధిక సంఖ్యలో పాల్గొననున్నారు. ఈ టోర్నమెంట్‌లో విజేతలకు నగదు బహుమతితో పాటు షీల్డ్, స్పోర్ట్స్ డ్రెస్‌లు ఇవ్వనున్నట్లు పోలీసు అధికారులు తెలిపారు. అలాగే లీగ్ దశలో విజేతలుగా నిలిచినటువంటి టీమ్‌లకు పోలీసు శాఖ ఆధ్వర్యంలో నెట్, వాలీబాల్ అందించనున్నారు. సోమవారం జరిగే చివరి టోర్నమెంట్ పోటీలను విజయవంతం చేయాలని దుమ్ముగూడెం సీఐ అశోక్‌బాబు యువతకు, క్రీడాకారులకు, క్రీడాభిమానులకు విజ్ఞప్తి చేశారు.



# ఏజెన్సీ చట్టాలను పకడ్బందీగా అమలు చేయాలి

**-సేవాలాల్ సేన జిల్లా అధ్యక్షులు ధరావత్ సురేష్ నాయక్**

**భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :**

భద్రాచలంలోని సుందరయ్య నగర్ కాలనీ యందు సేవాలాల్ సేన మండల అధ్యక్షులు బోడ వీరేందర్ నాయక్ ఆధ్వర్యంలో మండల స్థాయి ముఖ్య నాయకుల సమావేశం ఆదివారం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా సేవాలాల్ సేన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు ధరావత్ సురేష్ నాయక్ హాజరై మాట్లాడుతూ .. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఏజెన్సీ చట్టాలు అమలుకు నోచుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. 1/70 యాక్టు,పీసా యాక్టు చట్టాలను నిర్వీర్యం చేస్తున్నారని, అమలు చేయాల్సిన అధికారులే ఏజెన్సీ చట్టాలను తుంగలో తొక్కుతూ గిరిజన ప్రజలకు అన్యాయం చేస్తున్నారని వాపోయారు. ఏజెన్సీ ప్రాంతాలలో టెండర్లను గిరిజన ప్రజలకే ఇవ్వాలన్న చట్టాలు ఉన్నప్పటికీ వాటికి ఉల్లంఘన చేస్తూ గిరిజనేతురులకు కేటాయిస్తున్నారని ఆరోపించారు. కేవలం షెడ్యూల్ ప్రాంతాల్లో గల వనరులను అభివృద్ధి పేరిట అంటగడుతూ భద్రాద్రి జిల్లాలో ఉన్న గిరిజన ప్రజల జీవనానికి ఆటంకాలు కలిగిస్తున్నారని మండిపడ్డారు. గిరిజన చట్టాలను పకడ్బందీగా అమలు చేయలేదని ఆరోపించారు. 1/70 యాక్ట్ ,పీసా చట్టాలను పకడ్బందీగా అమలు చేయకపోతే సేవాలాల్ సేన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో భద్రాచలం ఐటిడిఏ ను ముట్టడిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి లావుడియా వెంకటేష్ నాయక్, జిల్లా అధికార ప్రతినిధి బానోతు నాగరాజు నాయక్, రమేష్ నాయక్, కిషన్ నాయక్, సీతారాం నాయక్, సురేష్ నాయక్, శేఖర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.






# నేత్రపర్వంగా రామయ్య కళ్యాణం

**భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :**



భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి కళ్యాణం నేత్రపర్వంగా సాగింది. ఉదయమే పవిత్ర గోదావరి నదీ తీరం నుండి తీర్థపు బిందెలో మంగళవాయిద్యాలు, వేదమంత్రాలు నడుమ నదీ జలాలను తీసుకుని శ్రీస్వామి వారి మూలవరులకు, ఉత్సవమూర్తులకు అభిషేక కార్యక్రమం నిర్వహించారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పల్లకీలో భక్తుల జయ జయ ధ్వానాల నడుమ శ్రీస్వామి వారి ఉత్సవమూర్తులను బేడా మండపానికి తీసుకుని వచ్చి ఆశీనులను చేశారు. అర్చకస్వాములు అమరవాది మధు ముందుగా శ్రీస్వామి వారి సహస్ర నామార్చన, తదుపరి క్షేత్ర మహాత్యాన్ని భక్తులకు వివరించారు. కళ్యాణతంతులో భాగంగా శ్రీస్వామి వారికి విశ్వక్సేనపూజ, పుణ్యాహవాచన, శ్రీస్వామి వారి, అమ్మవార్ల ప్రవరలు, యోత్రధారణ, కంకణధారణ, యజ్ఞోపవీతధారణ, మహాసంకల్పం, మంగళాష్టకాలు, చూర్ణీత, సుముహూర్తం, మాంగళ్యపూజ, మాంగళ్యధారణ, అక్షతారోపణ, వేదాశీర్వచనం, మంగళాశాసనంతో కళ్యాణతంతు ముగిసింది. కళ్యాణం జరుగుతున్నంత సేపు కళ్యాణంలో పాల్గొన్న దంపతులు కన్నులారా శ్రీసీతారామచంద్రస్వామి వార్లను చూస్తూ తరించిపోయారు. వేదపండితుల మంత్రోచ్చరణలకు తన్మయత్వంతో పులకరించిపోయారు. అనంతరం కళ్యాణంలో పాల్గొన్న దంపతులకు దేవస్థాన సిబ్బంది కళ్యాణలడ్డూ, శ్రీస్వామి వారి వస్త్రాలు, అక్షతలు పంపిణీ చేశారు.



# 170వ వారంకు చేరిన మీ కోసం మేమున్నాం టీం ఆధ్వర్యంలో అన్నదానం

**చర్ల, ప్రభాతవార్త :**

మీకోసం మేమున్నాం టీం చర్ల వారి అధ్వర్యంలో నిర్వహిస్తునవారాంతపు ప్రతీ ఆదివారం అన్నదానం కార్యక్రమం ఆదివారం 170వ వారంకు చేరింది. ఈ సందర్భంగా టీం చైర్మన్ డా.నీప్రకాష్ మాట్లాడుతూ ..గుంటూరు మిర్చి ఏజెంట్ శివ, సాయిపంపిన రూ.5వేల వితరణతో రౌతు నర్సింహారావు కాంప్లెక్స్ తాళ్ళూరి గార్డెన్స్ వద్ద సుమారు 250 మందికి ఉచిత అన్నదానం చేయడం జరిగిందని అన్నారు.అదేవిధంగా కూరగాయల వ్యాపారి అయిన బళ్లారి రవి ఉచిత అరటిపండ్లు పంపిణీ చేయడం జరిగిందని తెలియజేశారు. ప్రతీ ఆదివారం చర్లలో జరిగే సంతకు వచ్చిన పేదలకు ఈ విధంగా సేవలందించడం ఎంతో పుణ్యకార్యమని, ప్రతీ ఒక్కరూ కూడా ముందుకొచ్చి తమ వంతు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో దొడ్డి సూరిబాబు, కొమరవరపు రవి, చందమల్ల రాజు, పున్నం రామకృష్ణ, కొంగూరు నర్సింహారావు, పాశికంటి సంతోష్, ధనుకొండ చిన్నారి, శిరిపురపు శివ,ఉమ్మలేటి మల్లికార్జునరావు, కర్ణాటి మధు, భద్రం, పరిశుద్ధం తదితరులు పాల్గొన్నారు.



# సంక్షేమ చట్టాన్ని నీరుగార్చే చర్యలను నిర్మాణ కార్మికులు తిప్పికొట్టాలి

**- ఉత్సాహంగా భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా మహాసభ**

**- సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్‌పాషా**

**కొత్తగూడెం టౌన్, మార్చి 2 – ప్రభాతవార్త:**




నిర్మాణ రంగంలో పనిచేస్తున్న లక్షలాది మంది కార్మికులను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేస్తున్నాయని సిపిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి, ఏఐటీయూసీ జిల్లా గౌరవ అధ్యక్షులు ఎస్ కె సాబీర్ పాషా, యూనియన్ అదనపు ప్రధాన కార్యదర్శి గాదె లక్ష్మీనారాయణ అన్నారు. చుంచుపల్లి మండల పరిధిలోని శ్రీ రామ ఫంక్షన్ హాల్లో ఆదివారం జరిగిన ఏఐటీయూసీ అనుబంధ భవన నిర్మాణ కార్మిక సంఘం నాలుగో మహాసభకు వారు ముఖ్య అతిధులుగా పాల్గొని మాట్లాడారు. రాష్ట్రంలోని 40 లక్షల మంది, దేశంలో ఎనిమిది కోట్ల మంది నిర్మాణ రంగ కార్మికుల సంక్షేమాన్ని పాలకులు పట్టించుకోవడం లేదన్నారు. మూడు దశాబ్దాలపాటు కార్మికులు, కార్మిక సంఘాలు పోరాడి సాధించుకున్న నిర్మాణ రంగ సంక్షేమ చట్టంను ప్రభుత్వాలు నిరుగారుస్తున్నాయన్నారు. కార్మికులు రెక్కలు ముక్కలు చేసుకొని ప్రభుత్వ ఖజానాకు జమ చేస్తున్న కోట్లాది రూపాయల రిజిస్ట్రేషన్ ఫీజును కార్మికుల సంక్షేమం కోసం కాకుండా ఉన్నత వర్గాల సేవలకు దారిమళ్లించడం దారుణమన్నారు. కార్మికులకు అందించే కనీస సహాయమైన వివాహం, ప్రసూతి, మరణానంతరం నిధులు ఇవ్వకుండా నిర్లక్ష్య వైఖరి అవలంబిస్తున్నారని అన్నారు. సంక్షేమ చట్టం ప్రకారం సహాయానికి కార్మికుల నుంచి అందుతున్న దరఖాస్తులను బుట్టదాఖలు చేస్తున్నారన్నారు. వేలాది మంది కార్మికులు చట్టప్రకారం రిజిస్ట్రేషన్ చేయించుకుంటే గుర్తింపు కార్డులు జారీ చేయడంలో నిర్లక్ష్యం చేస్తున్నారన్నారు. సంక్షేమ చట్టం అమలులో, నిర్మాణ కార్మికుల సమస్యలు పరిష్కరించడంలో కార్మిక శాఖ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని, అప్పుడప్పుడు ప్రభుత్వం అరకొర విడుదల చేస్తున్న నిధులను సైతం కార్మికులకు అందించకుండా ఖాజేస్తున్న సంఘటనలు చోటుచేసుకుంటున్నాయన్నారు. గుర్తింపు పొందిన జాతీయ, ప్రాంతీయ కార్మిక సంఘాలను సంక్షే మబోర్డులు సభ్యులుగా తీసుకోవాలన్న నిబందనను తుంగలో తొక్కుతున్నారని విమర్శించారు. సంక్షేమ బోర్డు కొనసాగింపు, ధరలకు అనుగుణంగా వేతనాలు, కూలికోసం, అడ్డాలవద్ద సౌకర్యాలకు కార్మికులు ఐక్యంగా ఉద్యమించాలని డిమాండ్ చేశారు. కేంద్ర బడ్జెట్లో రూ.1500 కోట్లు సంక్షేమ బోర్డుకు కేటాయించాలని, ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ పథకాలు ఇందిరమ్మ ఇండ్ల మంజూరులో భవన నిర్మాణ కార్మికులకు ప్రాధాన్యత ఇవ్వాలని డిమాండ్ చేశారు. సురేందర్ రెడ్డి, కోరే కృష్ణ, గుంటి మల్లేష్ అధ్యక్షతన జరిగిన మహాసభలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కంచర్ల జమలయ్యా, నరాటి ప్రసాద్, నాయకులు వాసిరెడ్డి మురళి, వేల్పుల మల్లికార్జున్, పోగుల కోటేశ్వర్ రావు, సర్వ కృష్ణ, సిల్వేరు నర్సింహా రావు, గడ్డం భాస్కర్, వి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.




**చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్**

## 50 ఏళ్ల తర్వాత కలుసుకున్న పూర్వ విద్యార్థులు

**కొత్తగూడెం టౌన్, మార్చి 2 – ప్రభాతవార్త:**



తాము పదో తరగతి చదివి నేటితో 50 ఏళ్లు పూర్తి అయిన సందర్భంగా పూర్వ విద్యార్థులంతా ఒకే వేదికగా కలిసి సంతోషంగా గడిపారు. జిల్లాలోని సుజాతనగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1975 సంవత్సరంలో పదో తరగతి చదివిన పూర్వ విద్యార్థులంతా కొత్తగూడెంలోని లేపాక్షి హోటల్‌లో కలుసుకున్నారు. అనాడు తమకు చదువు నేర్పిన గురువులను ప్రత్యేకంగా ఖమ్మం నుంచి రెండు కార్లలో పిలిపించి ఘనంగా సన్మానించి వారి ఆశీర్వచనాలు తీసుకొని విద్యార్థులు, ఉపాధ్యాయులు తమ తమ అనుబంధాలు నెమరువేసుకున్నారు. వివిధ విభాగాల్లో, వివిధ ఏరియాల్లో స్థిరపడి తమ విధుల్లో బిజీగా ఉండటంతో పాటు, తమ పిల్లలు, మనుమలతు, కుటుంబాలతో కలిసి ఉన్న వారంతా తమ పూర్వ రోజుల్ని జ్ఞాపకం చేసుకొని నవ్వుకున్నారు. అనంతరం తమ గురువులను సనర్మానించుకున్నారు. తమ స్నేహితుల్లో ఎవరైనా ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉండే వారికి కూడా సహాయం చేసేందుకు నిర్ణయించుకున్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు పీవీకే ఉపేందర్, కొదుమూరి శ్రీనివాసరావు, సురేష్ కుమార్, ప్రభాకర్‌రావు, లక్ష్మా, సత్యనారాయణ, వేణుగోపాల్, ఉమారాణి, కృపారాణి, జహరున్నీసా బేగం, రమేష్, కృష్ణయ్య, కృష్ణార్జున్‌రావు, అబ్దుల్ వాసి తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారి వైద్య ఖర్చుల కోసం ఆర్థిక సాయం

**కొత్తగూడెం టౌన్, మార్చి 2 – ప్రభాతవార్త:**

పట్టణంలోని రామవరం ఏరియా హనుమాన్ జిమ్, బ్లడ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతున్న నాలుగేళ్ళ చిన్నారి పాసికృతిక చికిత్స నిమిత్తం రూ.20వేల నగదును ఆదివారం సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా చేతులమీదుగా చిన్నారి తండ్రి, ఆటో డ్రైవర్ కళ్యాణ్ పాసికి అందింపచేశారు. ఈ సందర్భంగా ఎస్ కె సాబీర్ పాషా మాట్లాడుతూ ఆపదలో ఉన్న వారిని ఆదుకునేందుకు దాతలు ముందుకురావడం అభినందనీయమన్నారు. పూర్తిస్థాయి చికిత్సకోసం దాతలు ముందుకు రావాలని, ప్రభుత్వం స్పందించి చిన్నారి చికిత్సకోసం, మెరుగైన వైద్యంకోసం సహకరించాలని కోరారు. చిన్నారి పాసి కృతిక త్వరితగతిన కోలుకోవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో హనుమాన్ జిమ్ బ్లడ్ ఫౌండేషన్ సభ్యులు దాసు, సుధాకర్, లడ్డు, రాజేష్, సురేష్, దిలీప్ సంపత్, గుత్తుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## జూలూరుపాడు ప్రెస్ క్లబ్ (సీనియర్స్) నూతన కమిటీ ఎన్నిక

**జూలూరుపాడు, మార్చి 2 – ప్రభాతవార్త:**



జూలూరుపాడు ప్రెస్ క్లబ్ (సీనియర్స్ )నూతన కమిటీని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు ఇక్కడ జరిగిన సమావేశంలో అధ్యక్షుడిగా షేక్ జానీ ఉపాధ్యక్షులుగా తంబర్ల పుల్లారావు కార్యదర్శిగా చాపలమడుగు నరసింహారావు సంయుక్త కార్యదర్శిగా తాళ్లూరు ప్రవీణ్ కుమార్ కోశాధికారిగా షేక్ బుడన్ పాషా సహాయ కార్యదర్శిగా ఉసికెల రమేష్ గౌరవ అధ్యక్షులుగా సబ్బుతి శివమూర్తి గౌరవ రహదారులుగా విజయ భాస్కర్, కొలిపాక చంద్రశేఖర్, బండి సత్యనారాయణ సభ్యులుగా గోగుల వెంకటేశ్వర్లు, అన్నవరపు జస్వంత్, కాసిమల్ల సురేష్, నల్లగట్ల దిలీప్ కుమార్, బానోతు సురేష్, ధారావత్ సైదాలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు జానీ మాట్లాడుతూ... ఏకగ్రీవంగా తనను అధ్యక్షుడిగా ఎన్నుకున్నందుకు తోటి మిత్రులకు కృతజ్ఞతలు తెలియజేశారు. పాత్రికేయుల సమస్యలు పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానన్నారు.

## నూతన డైరెక్టర్‌ను సన్మానించిన ఐఎన్‌టీయూసీ నాయకులు

**కొత్తగూడెం టౌన్, మార్చి 2 – ప్రభాతవార్త:**



సింగరేణి సంస్థ యందు నూతనంగా డైరెక్టర్ (ఆపరేషన్) గా నియమితులై ఎల్‌వీ సూర్యనారాయణను మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛలందించి స్వాగతం పలికారు. సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ త్యాగరాజు, కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్, ఐ ఎన్ టి యు సి సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ ఆదేశాల మేరకు మాట్లాడుతూ... సింగరేణి సంస్థ ను ముందుకు తీసుకువెళ్లే బాధ్యత మీపై ఉందని సింగరేణి సంస్థలో రాబోవు కాలంలో సింగరేణి ద్వారా కొత్త మైన్స్ ప్రారంభించాలని యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని దీనికి ఐ ఎన్టియుసి యూనియన్ ద్వారా సహాయ సహకారాలు అందిస్తామని ఈ సందర్భంగా తెలియజేశారు, ఈ కార్యక్రమంలో ఆల్బర్ట్, బి రాజేశ్వరరావు, ఎస్కే గౌస్, ట్రెజరర్ భీముడు, విప్లవ కుమార్, ఎం కొమురయ్య, ఫిట్ కార్యదర్శిలు చిలక రాజయ్య, ఎండి సత్తార్ పాష, ఈ మోహన్ రెడ్డి, కె. నటరాజ్, నాయకులు కలవాల శ్రీనివాస్, వై శంకర్ రావు, సాంబమూర్తి, డేవిడ్ రాజ్, భరత్, పోశం శ్రీనివాస్, గోవర్ధన్, నాయకులు కార్యకర్తలు మిత్రులు శ్రేయోభిలాషులు తదితరులు పాల్గొన్నారు.

## అగ్ని ప్రమాద బాధితునికి చేయూత

**జూలూరుపాడు, మార్చి 2 – ప్రభాతవార్త:**

జూలూరుపాడు ప్రభాతవార్త: మండల పరిధిలోని సాయిరాం తండాలో ఇటీవల జరిగిన అగ్ని ప్రమాదంలో సర్వస్వం కోల్పోయి నిరాశ్రయులైన బాధిత కుటుంబానికి కాంగ్రెస్ నాయకులు దొండపాటి శ్రీనివాసరావు చేయూత అందించారు ఆదివారం ఆయన బాధిత వీరు కుటుంబాన్ని పరామర్శించారు ఆ కుటుంబానికి బియ్యం నిత్యావసర సరుకులు కూరగాయలు కొంత నగదు అందజేశారు బాధిత కుటుంబానికి ఎమ్మెల్యేతో పాటు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో నర్వినేని పుల్లారావు, వేల్పుల నరసింహారావు, బానోతు రాంజీ, దినేష్ తదితరులు పాల్గొన్నారు.



## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యేలు

**జూలూరుపాడు, మార్చి 2 – ప్రభాతవార్త:**



స్థానిక ఎల్లంకి గార్డెన్లో జరిగిన వివాహ వేడుకలో ఇరువురు ఎమ్మెల్యేలు పాల్గొన్నారు సిపిఐ మండల కార్యదర్శి గుండె పిన్ని వెంకటేశ్వర్లు కుమారుడు రాజేష్ కవితలను కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్‌లు అక్షింతలు వేసి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ కొత్తగూడెం జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా మాజీ ఎమ్మెల్యే చంద్రావతి, విజయ భాయ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మాలోత్ మంగీలాల్ నాయక్, దొండపాటి శ్రీనివాసరావు, దుద్దుకూరు మధుసూదన్ రావు, అల్లాడి నరసింహారావు, రాంబాబు, ఎల్లంకి మధుసూదన్ రావు, షేక్ నాగులు మీరా, ఎస్.కె చాంద్ పాషా, సిరిపురపు వెంకటేశ్వర్లు వివిధ పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రాములోరి సేవలో చిన్నారి

గూడూరు, మార్చి 2, ప్రభాతవార్త

గోటి తలంబ్రాల సేవలో నేను కూడా...అంటూ ఓ చిన్నారి తన చిట్టిచిట్టి చేతులతో ధాన్యం ఒలుస్తోంది. ఈ సేవలో తానేమీ తక్కువకాదు అంటూ పెద్దవారితో సమానంగా తలంబ్రాల బియ్యం తయారికి తన చేతులు కలుపుతోంది. భద్రాచలం దివ్యక్షేత్రంలో శ్రీసీతారామచంద్రస్వాములవారి కళ్యాణోత్సవానికి ఉపయోగించే తలంబ్రాల బియ్యంలో గోటితో ఒలిచిన బియ్యానికి ఎంతో ప్రాధాన్యత ఉంటుంది. వివిధ ప్రాంతాల నుండి గోటితో ఒలిచిన బియ్యాన్ని భక్తులు కళ్యాణోత్సవానికి కొద్దిరోజుల మందు భద్రాద్రికి చేరుస్తారు. వీటి కొరకు ధాన్యాన్ని ప్రత్యేకంగా పండిస్తారు కూడా. హిందూ ధర్మజాగరణ సమితి ఆధ్వర్యంలో గూడూరు నుండి కూడా గత సంవత్సరం నుండి ఈ గోటి తలంబ్రాల బియ్యం స్వామివారికి సమర్పించే ప్రక్రియ చేపట్టారు. ఇందులో భాగంగా ఈ సంవత్సరం కూడా ధాన్యాన్ని తెప్పించి స్థానిక శ్రీ లక్ష్మీనారాయణస్వామి ఆలయ ప్రాంగణంలో వారం రోజులుగా గోటి తలంబ్రాల బియ్యాన్ని తయారు చేసే పనిలో మహిళా భక్తులు మునిగిపోయారు. అయితే వీరితో పాటు ఆలయ పరిసర ప్రాంతాల్లో ఉండే ఐదేళ్ల బత్తిని సాన్విక అనే బాలిక కూడా తన చిట్టి చేతులతో ధాన్యాన్ని ఒలిచి తన ఉడతాభక్తిని ప్రదర్శిస్తోంది. అందరితో పాటు రామనామ జపంతో రాములోరి సేవలో తరిస్తోంది.



## మళ్లీ ధ్వంసమైన జాతీయ రహదారి

### పట్టించుకోని ఎన్‌హెచ్ అధికారులు

గూడూరు, మార్చి 2, ప్రభాతవార్త

జాతీయ రహదారిపై ఒకచోట రోడ్డు ధ్వంసమై నెలల తరబడిగా వాహనదారులు ఇబ్బందులు పడుతున్నా పట్టించుకోని పరిస్థితి నెలకొని ఉంది. రహదారి నిర్మాణ సమయంలోనే కొంతమేర వదిలేసిన కాంట్రాక్టర్లు దానిని శాశ్వత ప్రాతిపదికన పూర్తి చేయకపోవడంతో ప్రజలకు ఇబ్బందులు తప్పడం లేదు. మండలంలోని బొద్దుగొండ గ్రామ సమీపంలో జాతీయ రహదారిపై మనకు ఈ దుస్థితి కనిపిస్తుంది. ఐదేళ్ల క్రితం కంబాలపల్లి నుండి గూడూరు మీదుగా మంగళవారిపేట వరకు కొత్తగా జాతీయ రహదారి నిర్మాణం చేపట్టారు. కాగా బొద్దుగొండ-మల్లన్నగూడెం క్రాస్‌రోడ్డు మధ్యలోని సబ్‌స్టేషన్ సమీపంలో కొంతమేర రహదారి నిర్మాణం నిలిపివేసారు. దీని కారణంగా రెండువైపుల నుండి వేగంగా వచ్చే వాహనాలకు ఒక్కసారిగా అస్తవ్యస్తంగా ఉన్న ఈ రోడ్డు వద్ద బ్రేకులు వేయాల్సిన పరిస్థితి ఉండడంతో కొన్ని సందర్భాల్లో వాహనాలు అదుపుతప్పి ప్రమాదానికి గురైన సంఘటనలు కూడా ఉన్నాయి. మూడేళ్లపాటు ఈ ఇబ్బందులు కొనసాగగా గత సంవత్సరం పార్లమెంటు ఎన్నికల సమయంలో సిఎం రేవంత్‌రెడ్డి మహబూబాబాద్ పర్యటన నేపథ్యంలో గోతుల మయంగా ఉన్న రహదారి ప్రాంతాన్ని తాత్కాలిక మరమ్మతులతో కొంతమేర పునరుద్దరించారు. ఆ తర్వాత కొద్దిరోజులకే రహదారి యదాతథస్థితికి చేరింది. ఈ మార్గంలో వాహనాల రాకపోకల రద్దీ ఎక్కువగా ఉండడం వల్ల తాత్కాలిక పనుల కారణంగా ఇక్కడ రహదారి మళ్లీ ధ్వంసమైంది. ఎన్‌హెచ్ అధికారుల పట్టింపులేని ధోరణిపై ఈ మార్గంలో ప్రయాణించే వాహనదారులు దుమ్మెత్తిపోస్తున్నారు. యేళ్ల తరబడిగా సమస్యను పట్టించుకోవడం లేదంటూ ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. బొద్దుగొండవాసులు కూడా ఈ దుస్థితిపై దుయ్యబడుతున్నారు. హైపవర్ విద్యుత్‌లైన్ రోడ్డుకు అడ్డంగా ఉన్న కారణంగా వారి అనుమతి తీసుకోవాల్సిఉందని, ఆ దిశగా పనులు జరుగుతున్నాయని మూడేళ్ల క్రితమే ఎన్‌హెచ్ అధికారులు చెప్పినప్పటికీ ఇప్పటి వరకు కూడా రోడ్డు దుస్థితిని పట్టించుకోకపోవడం విచారకరమని స్థానికులు వాపోతున్నారు. ఇప్పటికైనా బొద్దుగొండ వద్ద జాతీయ రహదారి పనులు పూర్తి చేయించాలని, రహదారి మొత్తంలో ఈ ఒక్కచోట అడ్డంకిగా ఉన్న అసౌకర్యాన్ని తొలిగించాలని డిమాండ్ చేస్తున్నారు.



## పెండింగ్ బిల్లులు విడుదల చేయాలి

### - టిఎస్ యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు చావ రవి

మధిర మార్చి 2 ప్రభాతవార్త:



గత రెండున్నర సంవత్సరాలుగా ట్రెజరీల్లో ఆమోదం పొంది ఇకుబేర్ లో పెండింగ్ లో ఉన్న అన్ని బిల్లులను వెంటనే విడుదల చేయాలని టిఎస్ యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు చావ రవి డిమాండ్ చేశారు. ఆదివారం మధిరలో కార్యకర్తల సమావేశంలో చావ రవి మాట్లాడుతూ, గత రెండేళ్ళుగా సెలవు జీతాలు, సప్లిమెంటరీ వేతనాలు, మెడికల్ బిల్లులు, జిపిఎఫ్, పెన్షన్, టిఎస్ జిఎల్ఐ తదితర బిల్లులు విడుదల కాకపోవడంతో ఉద్యోగులు, గత మార్చి నుండి రిటైరైన ఉద్యోగులకు గ్రాట్యుటీ, కమ్యుటేషన్ మొత్తాలను చెల్లించకపోవడం వల్ల పెన్షనర్లు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తంచేశారు. బకాయి పడిన నాలుగు వాయిదాల డిఎలు వెంటనే ప్రకటించాలని, పీఆర్సీ నివేదికను వెంటనే తెప్పించి ఉద్యోగ సంఘాలతో చర్చించి అమలు చేయాలని డిమాండ్ చేశారు. జిఒ 317 బాధితులకు న్యాయం చేస్తామని చెప్పిన కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక పాత విధానాన్ని కొనసాగించడం విచారకరమన్నారు. జిఒ 317 ను సవరించి బాధితులందరికీ న్యాయం చేయాలని రవి డిమాండ్ చేశారు. సిపిఎస్ రద్దు చేయాలని, 2003 డియస్సీ ఉపాధ్యాయులకు పాత పెన్షన్ అమలు చేయాలని, రాష్ట్రంలో అన్ని జిల్లాలకు డిఈఒ, అన్ని మండలాలకు ఎంఈఒ పోస్టులను మంజూరు చేసి, రెగ్యులర్ నియామకాలు చేపట్టాలని, గురుకులాల పనివేళలు మార్పు చేయాలని, కెజిబివి ఉద్యోగులకు బేసిక్ పే మంజూరు చేయాలని రవి డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శులు షేక్ నాగూర్ వలీ, అనుమోలు కోటేశ్వరరావు, రాష్ట్ర కమిటీ సభ్యులు జివి నాగమల్లేశ్వరరావు, ప్రాంతీయ కార్యాలయం కన్వీనర్ ఏ వినోద్ రావు, మధిర మండల ప్రధాన కార్యదర్శి ఈ.వీరయ్య, సీనియర్ నాయకులు ఎన్ వీరబాబు, టి ఆంజనేయులు ఆర్ లక్ష్మణరావు మీరాఖాన్ సాంబయ్య ఆశీర్వాదం, శ్రీనివాస్, అజయ్ కుమార్..మండల ఉపాధ్యక్షులు షేక్ ఇబ్రహీం, ఎఫ్ డబ్ల్యు ఎఫ్ కన్వీనర్ మల్ల రాజు, కార్యదర్శులు జీబిఎంఎస్ రాణి, వి.కొండలరావు, ఎండి రఫీ, షేక్ జానీమియా, ఎ.రాంబాబు, డి.మహేంద్ర కుమార్, పి.రాజేష్. సంధ్యా లక్ష్మి,యస్.శైలజ, బి.రాణి, షేక్ హసీనాబేగం, ఇగ్రి.సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## బీరువా తెరిచి చోరీ

### - రూ. 30వేల సొత్తు కొంత నగదు అపహరణ

మధిర మార్చి 2 ప్రభాతవార్త :

ఇంట్లో ఎవరు లేని అదును చూసి బీరువా తెరిచి సుత్తితోపాటు నగదు ను ఆపకరిం చుకుపోయిన సంఘటన ఆదివారం మండల పరిధిలోని మహాదేవపురం గ్రామంలో వెలుగు చూసింది. బాధితులు కలక రామారావు తెలిపిన వివరాల ప్రకారం అనారోగ్య కారణంతో తాను కొద్దిరోజులుగా ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నట్లు తెలిపాడు. తన వద్దనే భార్య ఉండడంతో ఇంటికి తాళం వేసామని, ఆదివారం ఉదయం ఇంటికి తిరిగి వచ్చి చూడగా, ఇంటి తాళం తీసి ఉండడం, ఇంటి లోపల ఉన్న బీరువాలో ఉంచిన సుమారు రూ.30 వేల విలువైన చిన్న చిన్న బంగారు వస్తువులు వెండి వస్తువులు కొంత నగదు అపహారాలకు గురైనట్లు గుర్తించినట్లు తెలిపారు. ఈ విషయమై మధిర పట్టణ పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు బాధితుడు తెలిపాడు. కేసు నమోదు చేసుకొని విచారణ చేస్తున్నట్లు పట్టణ పోలీసులు తెలిపారు.






## బిపి, షుగర్, కంటి 54వ ప్రత్యేక క్యాంపు విజయవంతం

### - డాక్టర్ టి.పవన్ కుమార్

బోనకల్. ప్రభాతవార్త :



మండల కేంద్రంలో ప్రతి నెల మొదటి ఆదివారం బత్తినేని చారిటబుల్ ట్రస్ట్ సౌజన్యంతో తూము ప్రకాశరావు జ్ఞాపకార్ధం నిర్వహించే బిపి, షుగర్, కంటి 54వ ప్రత్యేక క్యాంపు ఆదివారం విజయవంతంగా ముగిసింది. ఈ సందర్భంగా ప్రముఖ జనరల్, షుగర్ వైద్య నిపుణులు టి పవన్ కుమార్ మాట్లాడుతూ.. బిపి, షుగర్ పేషంట్లు వేసవి కాలంలో సరైన జాగ్రత్తలు తీసుకుటూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని అన్నారు. ఎండకాలంలో వేడి వల్ల ఒత్తిడి పెరుగుతుందని, దీంతో ఉష్ణోగ్రతల వల్ల స్ట్రెస్ ఎక్కువ అవుతుందని అన్నారు. కావునా ఎండ ఎక్కువ ఉన్న సమయంలో ఇంట్లో ఉంటే మంచిదని తెలిపారు. ఉప్పు కారం, మసాలా ఆహారాలను తగ్గించి, త్వరగా జీర్ణమయ్యే ద్రవరూపంలో ఉండే ఆహారాలను మాత్రమే తీసుకోవాలని సూచించారు. దీంతో బిపి, షుగర్ లలో హెచ్చుతగ్గులను నియంత్రించుకోవచ్చని అన్నారు. క్యాంపులో 100 పేషంట్లకు వైద్యసేవలందించగా, ట్రస్ట్ సభ్యులు తూము రోషన్ కుమార్, సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావుల చేతుల మీదుగా పేషంట్లకు మందులు పంపిణీ చేశారు. ఈ క్యాంపు సహాయకులు ఆర్ఎంపిడబ్ల్యూఏ టీఎస్ జిల్లా అధ్యక్షులు బొమ్మినేని కొండలరావు, ఆకెన పవన్, యంగల గిరిలు క్యాంపును నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల నాయకులు ఏలూరి పూర్ణచంద్, సిపిఎం నాయకులు దారగాని కృష్ణమూర్తి, టీడిపి నాయకులు దుగ్గి భద్రయ్య, క్యాంపు సహాయకులు రేణుక, విజయ తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి తుమ్మలకు ఘన స్వాగతం..

### - ప్రైవేట్ కార్యక్రమానికి వెళుతూ మధిరలో ఆగిన మంత్రి తుమ్మల నాగేశ్వరావు

మధిర మార్చి 2 ప్రభాతవార్త:

నియోజకవర్గ పరిధిలోని బోనకల్ మండలంలో ప్రైవేటు కార్యక్రమంలో హాజరయ్యేందుకు మీదుగా వెళుతున్న రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మధిరలో కొద్దిసేపు ఆగారు. ఈయన రాకపై ముందుగానే సమాచారం ఉండడంతో మధిరకు చేరుకున్న ఆయనకు మండల కాంగ్రెస్ కమిటీ పట్టణ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు సూరంశెట్టి కిషోర్, మిరియాల రమణ గుప్తా కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు. మొండితోక సుధాకర్ చెరుకూరి నాగార్జున, మల్లాది వాసు, కర్నాటి రామారావు, ఏఎంసి డైరెక్టర్అద్దంకి రవి, మాదల రామారావు, కోల్డ్ స్టోరేజ్ యజమాని మందదపు రామకృష్ణ తదితరులు స్వాగతం పలికారు. కొద్దిసేపు వారితో మాట్లాడిన మంత్రి బోనకల్ కు బయలుదేరి వెళ్లారు.




# రాజకీయాలకు బలైన విద్యావంతుడి జీవితం...!

**-నోటి కాడికి వచ్చిన సర్కారు కొలువు దూరం**
**-జీవితం పై విరక్తి చెంది ఆత్మహత్యాయత్నం**
**-చివరకు ఏది లేక పల్లీలు అమ్ముకుంటున్న విద్యావంతుడు**

**చంద్రుగొండ ప్రభాతవార్త :**

రాజకీయ కక్షల వల్ల ఒక్క వ్యక్తి కూడా బాగుపడ్డ దాఖలాలు కనిపించవు... కానీ నాశనమైన సంఘటనలు అనేకం మనకు కనిపిస్తాయి... గ్రామాల్లో రాజకీయ గొడవల్లో కేసులో ఇరికించడంతో ఒక యువకుడి బంగారు భవిష్యత్తు నాశనం అయిపోయింది ... కష్టపడి చదివి ప్రభుత్వ ఉద్యోగానికి అర్హత సాధించాడు. ఇక ఉద్యోగంలో చేరడమే అనుకున్నాడు..ఆ రాజకీయ గొడవల కేసు తో ఆ ఉద్యోగం రాకుండా పోయింది.. కేసు పెట్టిన మహానుభావుల కాళ్ళ వేళ్ళ పడ్డాదు అయినా కనికరం కలగలేదు.... ఆ యువకుడు మనస్తాపం చెంది ఆత్మహత్యాయత్నం కూడా చేసుకున్నాడు... బతికి బయటపడ్డా .. అతను చివరకు ఏది లేక పల్లీలు అమ్ముకొని జీవించే స్థితికి చేరాడు.. ఆ యువకుడి పై ప్రభాతవార్త అందిస్తున్న ప్రత్యేక కథనం..

ఆదివారం మండల కేంద్రంలోని ఓ చెట్టు కింద పల్లీలు అమ్ముకుంటున్న పల్లీలు అతనిని ప్రభాతవార్త పలకరిస్తే తన మాటలు వింటున్న చుట్టుప్రక్కల వారు సైతం కళ్ళు చెమర్చారు. వివరాల్లోనికి వెళ్తే.. చంద్రుగొండ మండలం పోకలగూడెం గ్రామంలో హరిజనవాడలో కిన్నెర నరసింహారావు, నరసమ్మ అనే నిరుపేద కుటుంబం ఉండేది. వారికి ముగ్గురు సంతానం. మొదటి సంతానంగా కిన్నెర గోపాలరావు జన్మించగా, అతడు 1 నుండి 10వ తరగతి వరకు పోకల గూడెం గ్రామంలోనే ప్రభుత్వ పాఠశాలలో చదివాడు. ఇంటర్ కొత్తగూడెం నలంద కాలేజీలో చదివి డిగ్రీ తల్లాడ మండలంలోని క్రీస్తు జ్యోతి లో పూర్తి చేశాడు. తన చిన్ననాటి కల ఎప్పటికైనా సర్కార్ కొలువు సాధించాలనే పట్టుదలతో కష్టపడి చదివి 2023లో ప్రభుత్వం ఉద్యోగానికి పరీక్షలు రాయగా అదే సంవత్సరం ఆగస్టు నెలలో వెలువడి ఫలితాలలో జైల్ వార్డర్‌గా ఉద్యోగం వచ్చింది... అనుకున్నట్టే ప్రభుత్వ కొలువు వచ్చిందని సంబరపడ్డాడు. కానీ అదే గ్రామంలో ఓ ఇరు కుటుంబాల భూ వివాద కేసులో మండలంలోని కొందరు రాజకీయ నాయకులు ఆడిన ఆటలో గోపాల్ రావు పేరును కావాలని కేసులో ఇరికించడంతో అధికారులు సర్టిఫికెట్ల చేసిన వెరిఫికేషన్ లో తన పేరుపై కేసు నమోదు కావడం గుర్తించిన అధికారులు తన పేరును పక్కన పెట్టడంతో మనోవేదనకి గురై గ్రామంలో అగుపడిన అందరిని ఆదుకోవాలని వేడుకున్నాడు. ఫలితం లేకపోవడంతో తను పై కేసు నమోదు చేయించిన వారి కాళ్ళ మీద పడి వేడుకున్న కనికరించక పోవడంతో మానసిక ఒత్తిడికి లోనై అప్పట్లోనే ఆత్మహత్య యత్నం చేసుకున్నాడు. ఆసుపత్రిలోనే మృత్యువుతో పోరాడి బ్రతికి చివరకు చేసేదేమీ లేక ఆత్మ అభిమానాలను చంపుకొని కుటుంబ పోషణకై పల్లీల అమ్ముకుంటున్న అంటూ గోపాల్ రావు కన్నీటి పర్యంతమయ్యాడు. ఇప్పటికైనా వారిని రెండు చేతులెత్తి బహిరంగంగా వేడుకుంటున్న నాపై ఉన్న కేసును విత్రా చేసుకోవాలని అలా చేస్తే కనీసం మరొక ఉద్యోగానికైనా అవకాశం ఇచ్చిన వారవుతారు వారికి జీవితాంతం రుణపడి ఉంటాను అని ప్రాధేయపడ్డాడు. తనపై కేసు పెట్టిన వారి మనసు మార్చే విధంగా మనమందరం కోరుకుందాం.


ఉద్యోగం సాధించిన సర్టిఫికేట్





# దివంగత శ్రీపాదరావుకు ఐటిడిఏ అధికారుల ఘననివాళి

**భద్రాచలం, ప్రభాతవార్త :**

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంగా ఉన్నప్పుడు శాసనసభ స్పీకర్ గా వ్యవహరించి, అధికార ప్రతిపక్ష పార్టీ నాయకులతో మంచి పేరు తెచ్చుకున్న మహోన్నత వ్యక్తి, ఎస్సీ, ఎస్టీ కులాల అభ్యున్నతికి పాటుపడి అనేక సేవా కార్యక్రమం నిర్వహించిన మహనీయుడు దివంగత శ్రీపాద రావు అని ఐటిడిఏ ప్రాజెక్ట్ మానిటరింగ్ విభాగపు ఏపీఎంఓ రమణయ్య అన్నారు. ఆదివారం ఐటీడీఏ కార్యాలయపు సమావేశ మందిరంలో మాజీ లోక్‌సభ స్పీకర్ దుద్దిల్ల శ్రీపాదరావు 90 వ జయంతి ఉత్సవాలు సందర్భంగా ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ మరియు సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్ అధికారిక పనులపై వెళ్లినందున వారి ఆదేశానుసారం, ఐటీడీఏ సిబ్బంది సమక్షంలో ఆయన చిత్రపటానికి పూలమాలవేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో డిఎస్ఓ ప్రభాకర్ రావు, టీఏ శ్రీనివాస్ రావు, మేనేజర్ ఆదినారాయణ,ఐటిడిఏ విభాగం లోని వివిధ శాఖల సిబ్బంది కుమారి భావన, రాజేష్, భాస్కర్, భుజంగరావు, నరసమ్మ, సలీం, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# రోడ్డు ప్రమాదంలో ఆలయ పూజారి మృతి

**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :**



దుమ్ముగూడెం మండలం లక్ష్మీనగరం గ్రామంలో శ్రీదాసాంజనేయ స్వామి వారి ఆలయ పూజారి ఆరుట్ల రాజగోపాలాచార్యులు (45) ఆదివారం సాయంత్రం లక్ష్మీనగరం గ్రామంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో జరిగిన మృతిచెందాడు. మృతుడు రాజగోపాలాచార్యులు లక్ష్మీనగరం గ్రామ శివారులో నడుచుకుంటూ వెళ్తుండగా ... ద్విచక్రవాహనం ఢీ కొట్టింది. దీంతో అతనికి తీవ్ర గాయాలు అవ్వగా చికిత్స నిమిత్తం భద్రాచలం తరలిస్తుండగా మార్గమధ్యలో మృతిచెందాడు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఎటపాక మండలం ఎర్రబోరు గ్రామానికి చెందిన మర్మం ఏడుకొండలు దంపతులు దుమ్ముగూడెం మండలం బండిరేవు గ్రామంలో దిన కార్యక్రమానికి హాజరై ద్విచక్రవాహనం భద్రాచలం వైపు వెళ్తూ రాజగోపాలాచార్యులను ఢీ కొట్టారు. ద్విచక్రవాహనం నడుపుతున్న మర్మం ఏడుకొండలుకు కూడా తీవ్ర గాయాలు అయ్యాయి. జరిగిన సంఘటనపై దుమ్ముగూడెం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

**-రాజగోపాలాచార్యులు మృతితో పలువురు దిగ్భ్రాంతి**

దుమ్ముగూడెం మండలం లక్ష్మీనగరంలో ఉన్న దాసాంజనేయస్వామి వారి ఆలయంలో పూజారిగా పూజలు నిర్వహిస్తూ మండలంలోని అనేక శుభకార్యాలు జరిపించి అందరితో సున్నితంగా, చనువుగా ఉంటూ ఆదివారం కూడా లక్ష్మీనగరం గ్రామంలో జరిగిన ఒక శుభకార్యానికి హాజరై సాయంత్రానికి ఇలా రోడ్డు ప్రమాదంలో ఆరుట్ల రాజగోపాలాచార్యులు మృతిచెందడం పలువురిని దిగ్భ్రాంతికి గురి చేసింది. ఎన్నో సంవత్సరాలుగా లక్ష్మీనగరంలోని ఆలయంలో పూజలు నిర్వహిస్తూ ఇలా ఆకస్మాత్తుగా మృత్యువాత పడడంతో మండలంలోని విషాధఛాయలు అలుముకున్నాయి.



# ఆకాశ హర్మ్యానాలకు హద్దే లేదు

**-నిబంధనలకు తూట్లు**
**-ఇష్టారీతిన భవన నిర్మాణాలు**
**-నిద్ర నటిస్తున్న మున్సిపల్ యంత్రాంగం**

**మధిర మార్చి 2 ప్రభాతవార్త :**

దినదిన అభివృద్ధి చెందుతున్న మధుర నియోజకవర్గ కేంద్రంలో అభివృద్ధికి అడుగులేసే దిశగా మున్సిపాలిటీగా రూపొందించడం చెందిన పట్టణంలో నిబంధనలను తుంగలో తొక్కి ఇష్టారీతిన భవన నిర్మాణాలు చేపడుతున్నా మున్సిపల్ యంత్రాంగం నిద్రమత్తును నటిస్తుండడం విమర్శలకు తావిచ్చేదిగా మారింది. మధిర పట్టణంలో మున్సిపల్ అడ్మినిస్ట్రేటివ్ నిబంధనల మేరకు బహుళ అంతస్తుల నిర్మాణాలకు సంబంధించి చేపడుతున్న ప్రాంతంలో పూర్తిస్థాయి సౌకర్యాలతో పాటు ఏదైనా ప్రమాదం జరిగినా వాటి నుండి ఈ భవన సముదాయంలో నివసిస్తున్న వారికి ప్రాణ నష్టం జరగకుండా తక్షణ చర్యలు చేపట్టే విధంగా ప్లాన్ ను నిర్దేశించి అనుమతి ఇవ్వాల్సిన అవసరం ఉంది. కాగా దీనికి పూర్తిగా భిన్నంగా పట్టణంలో నిర్మాణాలు చేపడుతున్న భవనాలకు కనీస నిబంధనలు పాటించే పరిస్థితి లేకుండా పోవడం ఒక భవనానికి మరో భవనానికి మధ్య కనీస నిడివి వదిలేయాల్సిన ప్రాథమిక సూత్రాన్ని కూడా పరిగణలోకి తీసుకోకపోవడం ఇందుకు తొలి లోపంగా చెప్పవచ్చు. రెండు అంతస్తుల నిర్మాణం కు సంబంధించి చేపట్టే నిర్మాణాలకు ఆపై మరిన్ని అంతస్తుల నిర్మాణాలతో చేపట్టే బహుళ అంతస్తుల భవనాలకు గృహ నిర్మాణ అనుమతుల విషయంలో మున్సిపల్ శాఖ అనేక నిబంధనలను అమలుచేస్తోంది. ఇదిలా ఉండగా భవన నిర్మాణాలు చేపడుతున్న భూములకు సంబంధించి కూడా ప్రభుత్వ భూములు, డొంక రహదారులను, వ్యవసాయ భూములను కన్వర్షన్ చేయకుండా ప్లాట్లుగా విభజించి అమ్మకాలు చేపట్టడం, వీటిలో మున్సిపల్ నిబంధనలను పాటించకుండా అంతర్గత రహదారుల నిర్మాణం చేపట్టడం గమనార్హం. బహుళ అంతస్తులుగా నిర్మాణం చేపడుతున్న ప్రదేశాల్లో కనీసం 30 అడుగుల రహదారులు కూడా లేకుండా ఉన్న పరిస్థితి. ఇదిలా ఉండగా అనుమతులు తీసుకునే సమయంలో సమర్పించే ధ్రువీకరణ పత్రాలు ప్లాన్ కు కూడా సంబంధం లేకుండానే కమర్షియల్ కాంప్లెక్స్ నిర్మాణాలు చేపడుతుండడం జరుగుతోంది. మధిర మున్సిపాలిటీ పాలకవర్గం పదవీకాలంలో ఉన్న సమయంలో అనుమతులు ఇచ్చినట్లుగా పేర్కొంటున్న నిర్మాణంలో ఉన్న అనేక భవనాలు నిబంధనలను తుంగలో తొక్కి కట్టడాలు చేపడుతున్నారని విమర్శలు వినబడుతున్నాయి.





**-అక్రమ కట్టడాలపై చర్యలు తీసుకోవాలి**

నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు చేపడుతున్న బహుళ అంతస్తుల కు సంబంధించి తక్షణమే మున్సిపల్ యంత్రాంగం చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు. అలాగే లేఅవుట్ లేకుండా కొనసాగుతున్న ఈ నిర్మాణాల అనుమతులకు బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.



ఖమ్మం, కార్పొరేషన్, రఘునాథపాలెం, కల్చరల్, ఖమ్మం రూరల్

# రమణ గుట్టలో భూకబ్జా ఆరోపణలపై కాంగ్రెస్ నేత ముస్తఫా తీవ్ర ఆగ్రహం

**రమణగుట్టలో భూ కబ్జా పై ఆధారాలతో చర్చకు సిద్ధం**
**దమ్ముంటే బహిరంగ చర్చకు రావాలని సవాల్**
**విలేఖరుల సమావేశంలో యువజన కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు ఎండి ముస్తఫా**



ఖమ్మం కార్పొరేషన్ మార్చి 2 ప్రభాతవార్త

రమణ గుట్టలో భూకబ్జా ఆరోపణలను కాంగ్రెస్ నేత ముస్తఫా తీవ్రంగా ఖండించారు. ఇటీవల రమణ గుట్టలో భూకబ్జా జరిగిందని బి ఆర్ ఎస్ నేతలు చేస్తున్నా ఆరోపణ పై కాంగ్రెస్ యువజన సంఘం రాష్ట్ర నాయకులు 57 డివిజన్ కార్పొరేటర్ రఫీదా భర్త ముస్తఫా తీవ్ర స్థాయిలో ప్రతీ స్పందించారు.కొద్దీ మంది అరాచక శక్తులు తమ పై పని కట్టుకోని దుష్ప్రచారం చేస్తున్నారని ధ్వజమెత్తారు. నిరాధారణ ఆరోపణలు చేసే దమ్ముంటే, తాము ఇంచు భూమిని ఆక్రమించుకున్నట్లు నిరూపిస్తే రాజకీయ సన్యాసానికి సిద్ధమవుతామని సవాల్ విసిరారు.జిల్లా మంత్రులను బదనం చేసేందుకు తప్పుడు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. దొంగే దొంగ అన్నట్టు మతి భ్రమించి బిఆర్ఎస్ నేత చేస్తున్నా ప్రచారమే దీనికి నిదర్శనమని ఆయన అభివర్ణించారు. ఆరోపణలు చేసే వ్యక్తీ ఖమ్మం లో భూ కబ్జా, అక్రమలు తారా స్థాయిలో జరిగాయనే విషయం సమాజానికి తెలుసన్నారు. నిరుపేద ప్రజలను బెదిరిస్తూ, భయబ్రాంతులకు గురిచేసి అధికార దుర్వినియోగానికి పాల్పడితే కటకటాల పాలైన సంగతి నగర ప్రజలకు ఎలా మరచి పోతారాని హేళన చేశారు. బి ఆర్ ఎస్ హాయం లో నగర అధ్యక్షులు చేసిన అక్రమాల చిట్టా తో బహిరంగ చర్చకు ఆధారాలతో సిద్ధంగా ఉన్నానని సవాల్ చేశారు.కాంగ్రెస్ పార్టీ పై తమపై తప్పుడు ప్రచారం చేస్తూ అభియోగాలు మోపితే రానున్న రోజులలో వారికి ప్రజలు తగిన బుద్ధి చెపుతారని హితవు పలికారు.



## 9న సుభాష్ చంద్రబోస్ 9వర్ధంతి

ఖమ్మం మార్చి 2, ప్రభాతవార్త:

సిపిఐ(ఎంఎల్) ప్రజాపంథా సిద్ధాంతకర్త రాయల సుభాష్ చంద్రబోస్ తొమ్మిదవ వర్ధంతి సభ పోస్టర్లను ఖమ్మం నగరంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ 2 టౌన్ కమిటీ ఆధ్వర్యంలో పోస్టర్స్ ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంథా ఖమ్మం డివిజన్ కార్యదర్శి ఝాన్సీ మాట్లాడుతూ ..భారత విప్లవ ఉద్యమంలో 50 సంవత్సరాలు అజ్ఞాత జీవితం గడిపి అనేక ప్రజా ఉద్యమాలను నిర్మించిన ఘనత రాయల సుభాష్ చంద్రబోస్ (రవన్న)కు ఉందన్నారు. గోదావరి లోయ పరిహాక ప్రాంతంలో లక్షలాది ఎకరాల పోడు భూములను గిరిజనులు గిరిజనేతర పేద ప్రజలకు సాధించడంలో రవన్న పాత్ర క్రియాశీలకమైందని వారన్నారు. అలాగే ఏజెన్సీ ప్రాంతంలో కరెంటు, రహదారి , విద్య, వైద్యం అభివృద్ధి చెందాలని అనేక ప్రజా పోరాటాలు నిర్వహించడంలో కామ్రేడ్ రవన్న చూపిన మార్గదర్శకం పార్టీకి అమోఘంగా ఉందని వారన్నారు. ఖమ్మం పట్టణంలో మార్చ్ 9 తారీఖున నిర్వహిస్తున్నామని ఈ వర్ధంతి సభకు ప్రజలు అత్యధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా నాయకులు శోభ, డివిజన్ నాయకులు కే శ్రీనివాస్, వి వెంకటేష్, టూటౌన్ కార్యదర్శి సత్తార్ మియా, నాయకులు లక్ష్మి, జాస్మిన్, శారద, లింగయ్య, జై గురువయ్య, పాల్గొన్నారు.

# క్రమశిక్షణతో కూడిన విద్యాబోధన అవసరం




**వి.డి.వోస్ కాలనీ రెజొనెన్స్ ఇన్ఫో పాఠశాలలో వీడ్కోలు**

ఖమ్మం విద్యా విభాగం మార్చి 2, ప్రభాతవార్త:

వి.డి.వోస్ కాలనీ రెజొనెన్స్ ఇన్ఫో పాఠశాల పదవ తరగతి విద్యార్థుల వీడ్కోల వేడుక జరిగింది. ఎప్పుడూ పుస్తకాలతో కుస్తీపట్టే చిన్నారులు ఉత్సాహంతో కేరింతలు కొట్టారు. వేదిక చప్పట్లతో మారుమ్రోగింది.కార్యక్రమంలో చిన్న పిల్లల వైద్యులు డాక్టర్ కూరపాటి ప్రదీప్ కుమార్ , రెజొనెన్స్ డైరెక్టర్స్ ఆర్.వి. నాగేంద్రకుమార్ , కె శ్రీధర్రావుగారు, నీలిమ పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... జీవితంలో ప్రధానమైన అంశాలు తల్లిదండ్రులు గురువులు. గురువు దేశ ప్రతిష్ట, ఉన్నత శిఖరాలు ఎదగటానికి బాలబాలికలు విద్యార్థి దశ నుండి మంచి క్రమశిక్షణతోడ్పడుతుందని అన్నారు. క్రమశిక్షణతో కూడిన విద్యాబోధన మన రెజొనెన్స్ ఇన్ఫో పాఠశాలలో మాత్రమే జరుగుతుందని తెలియజేశారు. ప్రతి విద్యార్థి



పట్టుదలతో అనుకున్న లక్ష్యాన్ని చేరే వరకు విశ్రమించరాదన్నారు. విలువలతో కూడిన విద్యను అందిస్తూ, విద్యార్థులను అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తూ సామాజిక అవగాహన పెంచే విధంగా విద్యార్థులను తీర్చి దిద్దుతున్నామని ఆయన తెలిపారు. విద్యార్థులకు మొదటి గురువులు తల్లిదండ్రులైతే, వారి తరువాత అధ్యాపకులదే ప్రముఖ స్థానమని, కేవలం పుస్తకాలకే పరిమితం కాకుండా ఆటపాటలతో పాటు అన్ని రంగాలలో విద్యార్థులు ముందుండే విధంగా తమ విద్యార్థులను తీర్చిదిద్దుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నీలిమ, ప్రిన్సిపల్ గోపాలకృష్ణ, ఉపాధ్యాయులు ఉపాధ్యాయేతర సిబ్బంది, విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు.



## రంజాన్ ఉపవాస దీక్షలు ప్రారంభం

ఖమ్మంకల్చరల్, మార్చి 2 ప్రభాతవార్త:

ఉమ్మడి ఖమ్మం జిల్లాలో రంజాన్ ఉపవాస దీక్షలు ప్రారంభమయ్యాయి. శనివారం నెలవంక కనిపించడంతో ఆదివారం నుంచి నెల రోజుల పాటు ముస్లింలు ఉపవాస దీక్షలు, ప్రత్యేక ప్రార్థనలు చేయనున్నారు. రంజాన్ నెల ప్రారంభం కావడంతో మజీద్లను అందంగా అలంకరించారు. నెల రోజుల పాటు ఉపవాస దీక్షలు, ప్రత్యేక ప్రార్థనలు చేసేందుకు వీలుగా మజీద్లలో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. రంజాన్ నెల ప్రారంభం కావడంతో ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా సందడి నెలకొంది. మజీద్లలో ప్రత్యేక ప్రార్థనలు ప్రారంభమయ్యాయి. నగరంలో రంజాన్ సందడి మొదలైంది. రంజాన్ మాసం పురస్కరించుకొని వ్యాపారలు, ఉద్యోగుల కోసం ప్రభుత్వం ప్రత్యేక మినహాయింపులను ఇచ్చింది. రాత్రి పూట ఎక్కువ సమ యం దుకాణాలు తెరిచి ఉంచుకునేలా ప్రభుత్వం అనుమతిచ్చింది. ప్రభుత్వం ముస్లిం ఉద్యోగులు 3 ఒక గంట ముందే ఇంటికి వెళ్లిపోయేలా ఆదేశాలు జారీ చేశారు. రంజాన్ వేడుకలను అధికారికంగా నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ఏర్పాట్లు చేస్తుంది.

## సమాజానికి ఆదర్శప్రాయుడు శ్రీపాదరావు

**జయంతి సందర్భంగా పోలీసుశాఖ నివాళి**



క్రైమ్ ఖమ్మం మార్చి 2 ప్రభాతవార్త

నక్సల్స్ ప్రభావిత మారుమూల ప్రాంతాల అభివృద్ధి మీద దృష్టి సారించి సమాజానికి ఆదర్శప్రాయుడుగా నిలిచిన దుద్దిళ్ల శ్రీపాదరావు ఆదర్శప్రాయుడని పోలీసు శాఖ ఘనంగా నివాళులర్పించింది, ఖమ్మం పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో ఆదివారం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ స్పీకర్ దివంగత శ్రీపాదరావు జయంతి నిర్వహించారు, పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో నిర్వహించిన వేడుకలలో పోలీస్ ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు, ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ సామాన్య కుటుంబం నుండి ఎదిగి రాజకీయ నాయకుడు పదవికి ఉన్న తెచ్చిన మహానుభావుడని పేర్కొన్నారు, ప్రజల కష్ట సుఖాలు తెలిసిన మహా మేధావి అని ఉమ్మడి రాష్ట్రంలో చదరని ముద్ర వేసుకున్నారని కొని ఆడారు, 1999 ఏప్రిల్ 13 మహాదేవపూర్ మండలం అన్నారా సమీపంలో అప్పటి పీపుల్స్ నక్సలైట్లుహత్య చేయడం విషాదకర ఘటనని గుర్తు చేసుకున్నారు, ఈ కార్యక్రమంలో అదనపు డీసీపీ లు నరేష్ కుమార్ ,ప్రసాదరావు కుమార్ స్వామి , ఆ రైలు అప్పలనాయుడు, శ్రీశైలం, సురేష్ ,తదితరులు పాల్గొన్నారు

## లక్కాకుల విశాలకు డాక్టరేట్

ఎడ్యుకేషన్ కేయూ, మార్చి 2 ప్రభాతవార్త :



వరంగల్ నగరానికి చెందిన బాటనీ అధ్యాపకురాలు లక్కాకుల విశాలకు కేంబ్రిడ్జి డిజిటల్ యూనివర్సిటీ గౌరవ డాక్టరేట్ అందించినట్లు తెలిపారు. శనివారం న్యూఢిల్లీ మయూర్ విహార్‌లో ప్రత్యేకంగా నిర్వహించిన కార్యక్రమంలో యూనివర్సిటీ ప్రతినిధులు విశాలకు గౌరవ డాక్టరేట్ ప్రతిని అందించారు. విశాల గత 12సంవత్సరాలుగా పలు గురుకుల జూనియర్ కళాశాలలో అతిథి అధ్యాపకురాలుగా బాటనీ బోధించారు. విశాల వరల్డ్ వైస్ కన్స్యూమర్ రైట్స్ అండ్ ప్రొటెక్షన్ ఆర్గనైసేషనల్ ఆర్గనైసింగ్ సెక్రటరీగా పలు అవగాహన కార్యక్రమాలు నిర్వహించగా సేవలను గుర్తించిన కేంబ్రిడ్జి యూనివర్సిటీ గౌరవ డాక్టరేట్ ప్రకటించినట్లు తెలిపారు. సంస్థ చైర్మన్ డాక్టర్ రామానుజ స్వామి, అధ్యాపకులు, సంస్థ ప్రతినిధులు, బంధువులు, శ్రేయోభిలాషులు విశాలకు శుభాకాంక్షలు తెలియచేశారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం గంగారం

మార్చి02ప్రభాతవా ర్త



మండల కేంద్రంలో ని కోమాట్లగూడెం జడ్ పిఎస్ఎస్, 2011, 2012, విద్యాసంవత్సరం కు చెందిన పూర్వ విద్యార్థుల సమ్మేళనం కు 13 సంవత్సరాల తరువాత కోమాట్లగూడెం జడ్ పి ఎస్ ఎస్, లో ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి మొదటగా పాఠశాల హెచ్ ఎమ్ నాగేశ్వర్ రావు, ఉపాధ్యాయులు, విద్యార్థులతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేశారు అనంతరం పాఠశాలకు చెందిన పూర్వ విద్యార్థులు ఒక్కొక్కరుగా తన బాల్య విద్యాబ్యాసం ప్రస్తుతం చేస్తున్న ఉద్యోగం తమ తమ వ్యక్తిగత బాల్య దశలను గుర్తు చేసుకుంటూ ఆనందంగా సభ వేదిక పై తమ తమ మనోభావాలను బాల్యం లో చదువుకున్న పాఠశాల తీపి గుర్తులను నెమరు వేసుకుంటూ ఆనందంగా గడిపారు అనంతరం తమకు విద్య బోధనలు నేర్పిన గురువులకు జ్ఞాపికగా మెమోంటో సాలువతో సన్మానించారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, అనతరావు ,కోటి, సుధాకర్, దానియెల్ పాల్, విద్యార్థులు ,రవీందర్ ,ప్రవీణ్ ,మనోజ్, రాగంవీర్, శశి, వివేక్, విజయ్ం, ప్రవెూద్, సంతోష్ అపర్ణ, ప్రవళిక, రవీనా, శిరీష, మానస, శ్రావణి, సమత, పాల్గొన్నారు

## మృతుడి కుటుంబానికి సాయం

కేసముద్రం, మార్చి 2, ప్రభాతవార్త

కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలోని ధనసరి గ్రామానికి చెందిన దైద వెంకటయ్య ఇటీవల మృతి చెందగా ఆదివారం ఆయన కుటుంబ సభ్యులను డిసిసి ఉపాధ్యక్షుడు అంబటి మహేందర్‌రెడ్డి, గోపా డివిజన్ అధ్యక్షుడు చిలువేరు సమ్మయ్యగౌడ్‌లు పరామర్శించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా బియ్యంతో పాటు నెలకు సరిపడా నిత్యావసర సరుకులను మృతుడి కుటుంబానికి సాయంగా అందజేసారు. ఈ కార్యక్రమంలో అశోక్, కిరణ్, కళాధర్, ప్రశాంత్, సురేష్, నరేందర్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, యాదగిరి, మునేష్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.



## శ్రీవిద్యాభ్యాసలో సహపంక్తి భోజనాలు

మణుగూరు, ప్రభాతవార్త, మార్చి 2 ః

మణుగూరు మండలం సంతోష్‌నగర్ గ్రామంలోని శ్రీవిద్యాభ్యాస పాఠశాలలో ఆదివారం మాజీ శాసనసభాపతి దుద్దిళ్ల శ్రీపాదరావు జయంతివేడుకలను ఆర్‌జీ–1 ఏరియా జీఎం లలిత్‌కుమార్, ప్రముఖ జనర్నలిస్టు అనిత దంపతుల సహకారంతో ఘనంగా నిర్వహించారు. అనంతరం విద్యార్థులకు సహపంక్తి భోజన కార్యక్రమాన్ని నిర్వహించారు. తొలుత శ్రీపాదరావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మణుగూరు ఏరియా ఐఎన్‌టీయూసీ బ్రాంచి ఉపాధ్యక్షులు వి.కృష్ణంరాజు, సింగరేణి సేవాసమితి సభ్యులు ఎస్డీ నాసర్‌పాష, ఎ.మంగీలాల్, ఐన్‌టీయూసీ నాయకులు పుసులూరి రామారావు, పాఠశాల నిర్వాహకులు బి.జగన్మోహన్‌రెడ్డి, స్వాతి తదితరులు పాల్గొన్నారు.




## పొదేంవీరయ్య కు ఎమ్మెల్సీ ఇవ్వాలి

**- అశ్వాపురం మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి తూము రాఘవులు డిమాండ్**

అశ్వాపురం, ప్రభాతవార్త, మార్చి 02 :



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పొదేంవీరయ్యకి ఎమ్మెల్యే కోట కింద ఎమ్మెల్సీ పదవి ఇవ్వాలని అశ్వాపురం మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి తూము రాఘవులు ఒక ప్రకటన లో తెలిపారు. ఈ సందర్భంగా రాఘవులు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ నికార్సైన కార్యకర్తగా, కాంగ్రెస్ పార్టీ కి వీర విధేయుడిగా, ప్రలోభాలకు లొంగకుండా కష్టకాలంలో పార్టీ లో ఉండి కార్యకర్తలకు అండగా నిలిచినటు వంటి పొదేంవీరయ్య కి ఎమ్మెల్సీ గా సముచితమైన స్థానం కల్పించాలని ఆపద కాలంలో పార్టీని వెన్నంటే ఉండి కార్యకర్తలకు భరోసా కల్పించి పార్టీని కాపాడిన వ్యక్తికి చివరి క్షణంలో కార్పొరేషన్ పదవి ఇచ్చినకానీ, పార్టీ కార్యకర్తలలో నాయకులలో సీనియర్ నాయకులైన వీరయ్యకి సరైన న్యాయం జరగలేదన్న మాట వాస్తవం అని ఈ విషయంపై కాంగ్రెస్ పార్టీ హైకమండ్, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, సహచర మంత్రివర్గం పునరాలోచించి ఆలోచించి నికార్సైన నాయకుడికి సరైన గౌరవం కల్పించాలని కాంగ్రెస్ పార్టీ హైకమాండ్‌ను డిమాండ్ చేశారు.

## వాహనాల వెనుక రేడియం స్టిక్కర్లు తప్పనిసరి

**- సిఐ వెంకటేశ్వరరావు**

పినపాక ప్రభాత వార్త, మార్చి 2 :

రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి వాహనం వెనుక భాగంలో రేడియం స్టిక్కర్ ను తప్పనిసరిగా వేయించాలని ఇ బయ్యారం సి ఐ వెంకటేశ్వరరావు సూచించారు. ఈ సందర్భంగా అయన ఆదివారం సాయంత్రం సీతారాంపురం గ్రామం వద్ద ట్రాక్టర్లను ఆపి రేడియం స్టిక్కర్లు స్వయంగా వేయించారు. అనంతరం సి ఐ మాట్లాడుతూ రాత్రి వేళల్లో వాహనాలు, ట్రాక్ ల వెనక భాగం కనపడక వాహనదారులు ప్రమాదాలకు గురయ్యే అవకాశం ఉందన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు తప్పనిసరిగా వాహన యజమానులు తమ వాహనాల వెనుక రేడియం స్టిక్కర్లు వేయించాలన్నారు. కార్యక్రమంలో స్థానిక పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.






## సింగరేణి హైస్కూలులో సీబీఎస్ఈ సిలబస్ అమలుచేయాలి

**- సింగరేణి డైరెక్టర్(ఆపరేషన్)కు టీబీజీకేఎస్ వినతి**

మణుగూరు, ప్రభాతవార్త, మార్చి 2 ః



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా హైస్కూలులో సీబీఎస్ఈ సిలబస్‌ను అమలుచేయాలని కోరుతూ తెలంగాణ బొగ్గుగని కార్మికసంఘం(టీబీజీకేఎస్) ఆద్వర్యంలో బ్రాంచి ఉపాధ్యక్షులు నాగెల్లి వెంకటేశ్వర్లు ఆదివారం సింగరేణి సంస్థ డైరెక్టర్(ఆపరేషన్) ఎల్‌వీ సూర్యనాయణను కలిసి వినతిపత్రం అందజేశారు. పినపాక ఏజెన్సీ ప్రాంతంలో నడుస్తున్న మణుగూరు ఏరియా సింగరేణి హైస్కూలును పైలెట్‌ప్రాజెక్టుగా గుర్తించి సీబీఎస్ఈ సిలబస్ ప్రవేశపెట్టాలని వినతిపత్రంలో పేర్కొన్నట్లు ఆయన తెలిపారు. తొలుత ఇటీవల నూతనంగా డైరెక్టర్(ఆపరేషన్) ఎల్‌వీ సూర్యనాయణకు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీబీజీకేఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి డైరెక్టర్లను కలిసిన ఐఎన్‌టీయూసీ నాయకులు

మణుగూరు, ప్రభాతవార్త, మార్చి 2 ః



సింగరేణి సంస్థ డైరెక్టర్(ఆపరేషన్) ఎల్‌వీ సూర్యనారాయణ, డైరెక్టర్(పీపీ) కొప్పుల వెంకటేశ్వర్లు ఇటీవల నూతనంగా పదవీ బాధ్యతలు చేపట్టిన సందర్భంగా కొత్తగూడెం కార్పొరేట్ ఆఫీసులో మణుగూరు ఏరియా ప్రాతినిధ్యసంఘం ఐఎన్‌టీయూసీ బ్రాంచి కమిటీ ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఐఎన్‌టీయూసీ నాయకులు త్యాగరాజన్, రీజియన్ జనరల్ సెక్రెటరీ అల్‌బర్ట్, ఏరియా బ్రాంచి ఉపాధ్యక్షులు వి.కృష్ణంరాజు, బ్రాంచి సెక్రెటరీలు షాబుద్దీన్, సూరపాక రాములు, అబ్దుల్‌రవూఫ్, బుర్రా వెంకటేశ్వర్లు, బానోత్ కృష్ణ, రామారావు, రామకృష్ణ, గోపి, ప్రతాప్‌రెడ్డి, మల్లిఖార్జున్, అజిత్, అశోక్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## అత్యంత వైభవంగా శ్రీవేంకటేశుని బ్రహ్మోత్సవాలు

మణుగూరు, ప్రభాతవార్త, మార్చి 2 ః

సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా పీవీకాలనీలోని శ్రీఅభయాంజనేయ విష్యక్సేన సహిత శ్రీపద్మావతి ఆవడాళ్ సమేత శ్రీవేంకటేశ్వరస్వామివారి 10వ వార్షిక బ్రహ్మోత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నారు. ఈ బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆదివారం సుప్రభాతసేవ, సామూహిక లక్ష్మికుంకుమార్చణ, శ్రీవిష్ణుసహస్రపారాయణం, స్వామివారికి ఎదుర్కోలు ఉత్సవం కార్యక్రమాలు అత్యంతవైభవంగా జరిపారు. భక్తులు పెద్దఎత్తున పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయకమిటీ ఆధ్వర్యంలో భక్తులకు ఎలాంటి ఇబ్బందిలేకుండా అన్ని సౌకర్యాలు కల్పించారు.



# చేయని పనులకు స్వీట్లు పంచుకుంటున్నారు

## మీకు దమ్ముంటే బయ్యారంలో ఉక్కు పరిశ్రమ చేపట్టండి

### ప్రభుత్వ మాజీ చీఫ్ విప్ వినయ్ భాస్కర్ కామెంట్స్

మార్చి 2, ప్రభాతవార్త బాలసముద్రం :

చేయని పనికి స్వీట్లు పంచుకుంటున్నారు, మీకు దమ్ముంటే బయ్యారంలో ఉక్కు పరిశ్రమ చేపట్టాలని ప్రభుత్వ చీఫ్ విప్ మాజీ ఎమ్మెల్యే దాసరి వినయ్ భాస్కర్ అన్నారు ఈరోజు బాలసముద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కాంగ్రెస్, బీజేపీ లు వరంగల్ ను పట్టించుకోలేదు అన్నారు. తెలంగాణ ప్రజల ఆకాంక్ష మేరకు రాష్ట్రం సాధించడమే కాకుండా.. ఏ వనరులు మన దగ్గర ఉన్నాయి అని ఉద్యమ నేత అన్ని ప్రాంతాలు తిరుగారు, విభజన చట్టంలోనూ వరంగల్ కు కావాల్సిన అంశాలను ప్రస్తావించారు. కోచ్ ఫ్యాక్టరీ, బయ్యారం ఉక్కు కర్మాగారం విభజన చట్టంలో పొందుపరిచేలా చేసిన గొప్ప నాయకులు కేసీఆర్ అని అన్నారు. వీటన్నింటికీ కనెక్టివిటీ ఉండాలని తెలంగాణ ఏర్పడిన తర్వాత అప్పటి సీఎం కేసీఆర్ 2014 లోనే ఎయిర్ పోర్ట్ పొందుపరిచారు.జిఎంఆర్ 150 కిలోమీటర్ల లోపు ఎయిర్ పోర్టు ఉండొద్దని ఎం ఓ యు కుదుర్చుకున్నారు. హైదరాబాద్ తో ధీటుగా వరంగల్ ను అభివృద్ధి చేసేందుకు టెక్స్ టైల్ పార్క్ ఏర్పాటు చేసాము అని అన్నారు. 10 ఏళ్లలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేసాము. బి ఆర్ ఎస్ ప్రభుత్వ అప్పటి ఒత్తిడి ఫలితంగానే ఎయిర్ పోర్టు కు గ్రీన్ సిగ్నల్ వచ్చింది అని అన్నారు. చేయని పనులను మేమే చేశాం అని చెప్తున్నారు.. ఇదంతా చూసి ప్రజలు నవ్వుకుంటున్నారు అని అన్నారు. ప్రజలను మభ్య పెట్టే పనులు చేయకండి, వరంగల్ లో 24 అంతస్తుల ఆస్పత్రికి నిధులు తీసుకురండి, మేము చేసిన వాటికి రంగులు వేసుకుని మేమే చేశామని చెప్పుకోవడం మంచి పరిణామం కాదు అని విమర్శించారు.

**మాజీ ఎంపీ వినోద్ కుమార్ కామెంట్స్**

నిన్న మామునూరు ఎయిర్ పోర్టుకు గ్రీన్ సిగ్నల్ ఇవ్వడాన్ని స్వాగతిస్తున్నాము. కేంద్రానికి ధన్యవాదాలు తెలుపుకుంటున్నాము. రేవంత్ రెడ్డి నేను తీసుకొచ్చిన చెప్పుకోవడం తెలంగాణ ప్రజలను, ఉద్యమాన్ని, ఉద్యమకారులను కించపర్చడమే, మామునూరు ఎయిర్ పోర్టు రెండవ ప్రపంచ యుద్ధం జరిగేటప్పుడు ఎయిర్ స్ట్రిప్ గా ఏర్పాటు చేశారు. నేను స్కూల్ విద్యార్థిగా ఉన్నప్పుడు1976, 78 కాలంలో వాయు దూత్ సర్వీస్ నడిచేది.. 1980 తర్వాత మూత పడింది. ఎన్సిసి, ఎయిర్ ఫోర్స్ విద్యార్థులకు శిక్షణ ఇచ్చేవాళ్ళు దురదృష్ట వశాత్తూ ఆ రోజుల్లోనే కాంగ్రెస్ ప్రభుత్వం శ్రద్ధ పెట్టి ఉంటే మామునూరు ఎయిర్ పోర్టు మరోలా ఉండేది. చిత్తశుద్ధి లేక ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా గోదాంగా మారింది, నేను ఎంపీగా ఉన్నప్పుడే అప్పటి కేంద్ర మంత్రి ప్రఫుల్ పటేల్ కు ప్రశ్న రాస్తే .. శంషాబాద్ కు 150 కి. మీ దూరంలో పెట్టొద్దని జీఎంఆర్ సంస్థకు 25 ఏళ్ల రాసిచ్చాం అని 2005 2006 లో రిప్లై వచ్చింది .. ఆ అగ్రిమెంట్ మేరకు అందరూ ఆగిపోయారు తెలంగాణ ఏర్పడ్డ తొలి రోజుల్లోనే మొదటి సీఎం కేసీఆర్ కృషి చేశారు.. జీఎంఆర్ ఎయిర్ పోర్ట్ లో రాష్ట్ర ప్రభుత్వ వాటా ఉంటుందని ప్రయత్నం చేసి జీఎంఆర్ వాళ్ళను ఒప్పించాం కేంద్రమంత్రి హర్ దీప్ సింగ్ పూరిని కేటీఆర్ తో కలిసి వెళ్లి మామునూరు అంశం మాట్లాడి ఒప్పించాం అని అన్నారు.బి ఆర్ ఎస్ కృషి లేదని బీజేపీ, కాంగ్రెస్ చెప్పే ప్రయత్నం చేస్తున్నది, బీజేపీ, కాంగ్రెస్ కొట్లాట చూస్తే నవ్వొస్తుంది అని అన్నారు. మేము చేసిన ప్రయత్నాలు చెప్పాల్సిన అవసరం లేదు.. తెలంగాణ కోసం పుట్టిన పార్టీ బి ఆర్ ఎస్ పార్టీ. శంషాబాద్ విమానాశ్రయంలో రోజు లక్ష మంది ప్రయాణిస్తున్నారు. శంషాబాద్ ఎయిర్పోర్ట్ బాంబేను అధిగమిస్తోంది.. హైదారాబాద్ ఇంటర్ నేషనల్ ఎయిర్ పోర్టు ఇంటర్నేషనల్ హబ్ కాబోతున్నది, ఉత్తర తెలంగాణ జిల్లాలకు సర్వీసెస్ అందించడానికి మామునూరు ఎయిర్ పోర్ట్ కీలకం కానుంది, రేవంత్ సర్కార్ ను డిమాండ్ చేస్తున్నాం.. ఫ్లయింగ్ ట్రైయినింగ్ ఆర్గనైజేషన్ మామునూరుకు తీసుకురావాలి.. బోయింగ్, ఎయిర్ బస్, ఇండిగో లాంటి అనేక విమానయాన సంస్థల విమానాల రిపేరింగ్ సెంటర్స్ వరంగల్ కు రావాలి అని అన్నారు. నాగ్ పూర్, అమరావతికి ఫ్లయింగ్ ట్రైయినింగ్ ఆర్గనైజేషన్ తీసుకెళ్లాలని పోటీగా ఉన్నారు.. పన్ను రాయితీలు ఇచ్చి మామునూరుకు తీసుకురావాలి వాయుదూత్ లా నాలుగు విమానాలు నడిపి ఇక్కడ విమానాలు నడుస్తలేవు అని మూసివేసే విధంగా చేయొద్దు ఈ ప్రాంతంలో బీజేపీ నుంచి 8 మంది ఎంపీలు ఉన్నారు.. నిధులు కేటాయించే విధంగా కృషి చేయాలి, 253 ఎకరాల తీళిళీ హయాంలోనే గుర్తించి రైతులతో సంప్రదింపులు జరిపాము మామునూరు ఎయిర్ పోర్టు క్రెడిట్ వీసమెత్తు కూడా రేవంత్ రెడ్డికి దక్కదు, ఇది 15 ఏళ్ల పోరాట ఫలితం అని చెప్పి ఉంటే మేము మాట్లాడే వాళ్ళం కాదు, మాము నూరు ఎయిర్ పోర్టు 15 20 ఏళ్ల కృషి,



## అసంఘటిత కార్మికులకు కనీస వేతన చట్టాన్ని అమలు చేయాలి

**-ఎం.బి నర్సారెడ్డి, సిఐటియు పట్టణ కన్వీనర్**

భద్రాచలం అర్బన్, ప్రభాతవార్త :

భద్రాచలంఅసంఘటిత కార్మికులందరికీ కనీస వేతన చట్ట ప్రకారం రూ.26వేలు ఇవ్వాలని సిఐటియు భద్రాచలం పట్టణ కన్వీనర్ ఎంబి నర్సా రెడ్డి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. ఆదివారం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ సిఐటియు తలపెట్టిన కరపత్ర ప్రచార క్యాంపియన్ ను పట్టణంలోని ఏరియా ఆసుపత్రిలో ప్రారంభించారు. ఈ సందర్భంగా నర్సా రెడ్డి మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలను అమలు చేస్తూ కార్మిక వ్యతిరేక ప్రభుత్వంగా నిలిచిందని ఆరోపించారు. బ్రిటిష్ కాలం నాటి నుండి ఎన్నో వందల మంది కార్మికులు తమ ప్రాణాలను పణంగా పెట్టి సాధించుకున్న హక్కులను చట్టాలను మోది సర్కార్ కాల రాయాలని చూస్తుందని అందులో భాగంగానే కార్మిక చట్టాల స్థానంలో కోడ్ లను తీసుకువచ్చి కార్మికులకు కనీస హక్కులను కూడా లేకుండా చేస్తుందని ఆరోపించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ బాటలోనే రాష్ట్ర ప్రభుత్వం సైతం పయనిస్తూ ఎన్నికల ముందు కార్మికుల దీక్ష శిబిరాల వద్ద అనేక హామీలు



గుప్పించిన రేవంత్ సర్కార్ అధికారం చేపట్టాక వాటిని విస్మరించి కార్మికుల ఆగ్రహానికి గురవుతుందని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల కార్మిక వ్యతిరేక విధానాలపై కార్మిక సంఘాలన్నీ ఒకతాటిపై కొచ్చి ఉద్యమించాల్సిన సమయం ఆసన్నమైందని మహాకవి శ్రీశ్రీ చెప్పినట్టుగా పోరాడితే పోయేది ఏమీ లేదు బానిస సంకెళ్లు తప్ప అన్న నినాదాలు ప్రతి కార్మికుడు స్మరించుకుంటూ ఉద్యమ బాట లో పయనించాలని కోరారు. ఈనెల 1వ తేదీ నుండి ఏడో తేదీ వరకు సిఐటియు ఆధ్వర్యంలో అన్ని కార్మిక కూడళ్ళ వద్ద కరపత్రం ద్వారా ప్రచార క్యాంపియన్ నిర్వహిస్తున్నామని అనంతరం పోరాటాలను రూపొందిస్తామని స్పష్టం చేశారు. ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక వ్యతిరేక విధానాలను వీడి కార్మిక హక్కులను కాపాడేందుకు కృషి చేయకపోతే భవిష్యత్తులో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు పట్టణ నాయకులు అప్పారి రాము, ఏ.మధుసూదన్, రమాదేవి, మమత, రమేష్ ,జాకి వేణు తదితరులు పాల్గొన్నారు.

## గిరిదర్బార్‌కు అధికారులు సకాలంలో హాజరు కావాలి

**-ఐటిడిఏ పీవో బీ.రాహుల్**

భద్రాచలం, ప్రభాతవార్త :

సోమవారం భద్రాచలం ఐటిడిఏ కార్యాలయంలో నిర్వహించనున్న గిరిజన దర్బార్ కార్యక్రమానికి అన్ని శాఖల ఐటీడీఏ యూనిట్ అధికారులు సకాలంలో హాజరుకావాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్



ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. గిరిజనులు వారి వారి సమస్యలకు సంబంధించిన అంశాలపై లిఖితపూర్వకంగా ఫిర్యాదును అందజేయాలని ఆయన తెలుపుతూ సంబంధిత యూనిట్ అధికారులు ఉదయం 10.30 గంటలకు ఐటీడీఏ సమావేశ మందిరంలో హాజరుకావాలని ఆయన పేర్కొన్నారు.




## భద్రాచలం యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో శివచరణ్‌రెడ్డి జన్మదిన వేడుకలు




భద్రాచలంటౌన్,ప్రభాతవార్త :

తెలంగాణ రాష్ట్ర యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు జక్కిడి శివ చరణ్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా భద్రాచలం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం నందు భద్రాచలం మండల యూత్ అధ్యక్షులు ఆకుల వెంకట్ ఆధ్వర్యంలో పుట్టినరోజు వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల యూత్ అధ్యక్షుడు ఆకుల వెంకట్ మాట్లాడుతూ .. జెక్కిడి శివ చరణ్ రెడ్డి శ్రీ సీతారామచంద్రస్వామి వారి దివ్య ఆశీస్సులతో భవిష్యత్తులో ఉన్నతమైన స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు.కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు రత్నం రమాకాంత్ బొంబోతుల రాజీవ్ భోగాల మాజీ గ్రంథాలయ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి పెద్దినేని శ్రీనివాస్ థామస్, మండల యూత్ కార్యదర్శి మాచినేని భాను, యూత్ వైస్ ప్రెసిడెంట్ బేతంపూడి భరత్, యూత్ సోషల్ మీడియా ఇంచార్జ్ ఆర్కే రామకృష్ణ ,యూత్ నాయకులు సింహాద్రి, నరేష్, సాయి నాయక్, సాయి నాగరాజ్ ,కిట్టు, అరుణ్, తదితరులు పాల్గొనగా తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత మెగా వైద్య శిబిరానికి విశేష స్పందన

**-ఏజెన్సీలో శ్రీ సురక్ష హాస్పిటల్ సేవలు**

**అభినందనీయం**

**-వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తెల్లం సీతమ్మ**



దుమ్ముగూడెం, ఆదివారం 02:ప్రభాతవార్త :

శ్రీ సురక్ష మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ భద్రాచలం మరియు బిగ్ టీవీ సంయుక్త ఆధ్వర్యంలో దుమ్ముగూడెం మండలంలోని చిన్న నల్లబల్లి గ్రామంలోని గ్రామపంచాయతీ కార్యాలయం నందు ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని దుమ్ముగూడెం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తెల్లం. సీతమ్మ రిబ్బన్ కట్ చేసి ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా తెల్లం సీతమ్మ మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతం దుమ్ముగూడెం మండలం చిన్న నల్లబల్లి గ్రామంలో పేద ప్రజల కోసం ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమని శ్రీ సురక్ష హాస్పిటల్ డాక్టర్ అక్కినేని లోకేష్ ,సూరపనేని శ్రీక్రాంతిలను కొనియాడారు. ఈ వైద్యశిభిరంలో సుమారు 200 మందికి అవసరమైన వారికి ఉచితంగా గుండెకు సంబంధించిన ఈసీజీ,హెచ్‌బీ శాతం పరిమాణం , షుగర్ పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశామని తెలిపారు.ఈ కార్యక్రమంలో హాస్పిటల్ మేనేజర్ కొప్పుల మురళి , హాస్పిటల్ సిబ్బంది , బిగ్ టీవీ భద్రాచలం నిర్వాహకులు గిరి తదితరులు పాల్గొన్నారు.



# అంగరంగ వైభవంగా ఆలయంలో విగ్రహ ప్రతిష్టలు

## గోవింద నామస్మరణ మధ్య ధ్వజస్తంభ ప్రతిష్ట
## భారీగా తరలివచ్చిన ప్రజలు
## ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే రాందాస్ నాయక్

కారేపల్లి మార్చి 2 ప్రభాతవార్త

మండల కేంద్రమైన కారేపల్లి యందు నూతనంగా నిర్మించిన వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో పూజారుల వేదమంత్రాలు గోవింద నామ స్మరణం తో ఆదివారం విగ్రహ ప్రతిష్టలు



అంగరంగ వైభవంగా జరిగాయి. ప్రతిష్ట ప్రధానాద్వర్యులు బ్రహ్మశ్రీ దోనోజు పరి పూర్ణాచార్యులు పూజారుల బృందం ఆధ్వర్యంలో శ్రీమద్విరాట్ వీరబ్రహ్మేంద్రస్వామి సిద్ధ మూర్తి భవాని శంకర స్వామి నందీశ్వర గణపతి శిలా ధ్వజస్తంభ శిఖర కలిస ప్రతిష్ట నవగ్ర ప్రతిష్ట



మహోత్సవాలు ఉదయం 9 50 నిమిషాలకు ఉత్తరాభాద్ర నక్షత్రయుక్త మేష లగ్న పుష్కరాంశ సమూహూర్తాన ప్రతిష్టించారు. కలాన్యాస హోమాలు అనంతరం మహా పూర్ణావతితో ప్రతిష్టల మహోత్సవాలు ముగిశాయి. సింగరేణి మండల పరిసర గ్రామాల ప్రజలు భారీ సంఖ్యలో తరలివచ్చి పూజల్లో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. నిర్వహణ కమిటీ వారు ఏర్పాటుచేసిన అన్న ప్రసాద కార్యక్రమంలో భారీ సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. వైరా శాసనసభ్యులు మాలోతు రామదాసు నాయక్ విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాలకు హాజరు కాగా ఆలయ కమిటీ సభ్యులు స్వాగతం పలుకుతూ ఆలయంలో ప్రతిష్టించిన విగ్రహాల వద్ద ప్రత్యేక పూజలు పాల్గొన్నారు. ఆలయ కమిటీ శాలువా కప్పి ఎమ్మెల్యేను సన్మానించారు యాగశాల యందు హోమ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వీరబ్రహ్మేంద్ర స్వామి ఆశీస్సులు ప్రజలందరికీ ఉండాలని కోరుకున్నట్టు తెలిపారు. ఆలయ అభివృద్ధి కోసం తన వంతు సహకారం ఉంటుందని అన్నారు. ఆలయ నిర్మాణంతో ఈ ప్రాంత ప్రజల చిరకాల వాంఛ నెరవేరింది అన్నారు. ఈ కార్యక్రమంలో వెంకటాచారి ఆలయ కమిటీ నిర్వాహకులు తుమ్మోజు రామ్మూర్తి కోటా చారి అద్దంకి నాగేశ్వరరావు వీరభద్ర చారి రామాచారి ఉపేందర్ లక్ష్మాచారి రామ్ బ్రహ్మాచారి పరిపూర్ణాచారి కాంగ్రెస్ నాయకులు రాష్ట్ర మహిళా కాంగ్రెస్ నాయకురాలు పగడాల మంజుల మండల



కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తలారి చంద్రప్రకాష్ ఎక్స్ ఎంపీపీ బానోతు దేవుల నాయక్ జిల్లా నాయకులు ఇమ్మడి తిరుపతిరావు మాజీ ఎంపీటీసీలు పెదపోయిన ఉమా శంకర్ ఇమ్మడి రమాదేవి అడ్డగోడ ఐలయ్య పోల గాని శ్రీనివాసరావు అనీఫ్ తగర శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# మిర్చి కింటాకు 25 వేల రూ కొనుగోలు చేయాలి

## ఖమ్మంలో మిర్చి బోర్డును ఏర్పాటు చేయాలి

కారేపల్లి మార్చి 2 ప్రభాతవార్త

రైతు పండించిన మిర్చికి కింటా 25 వేల రూపాయలు కొనుగోలు చేసి మిర్చి రైతుల్ని ఆదుకోవాలని సిపిఎం జిల్లా నాయకులు నాగేశ్వరరావు అన్నారు. మండల వ్యాప్తంగా ఆదివారం మిర్చి పంట కల్లాలు వామపక్ష రైతు సంఘం ఆధ్వర్యంలో సందర్శించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈనెల 3వ తారీఖు ఖమ్మం కలెక్టరేట్ ముందు వామపక్ష రైతు సంఘాల ఆధ్వర్యంలో తలపెట్టిన ధర్నాలో అధిక



సంఖ్యలో రైతులు పాల్గొనాలని కోరారు . ప్రతి మిర్చి రైతు విత్తనాలు ఎరువులు పురుగు మందులు లక్షల రూపాయలు ఖర్చు చేసి శ్రమ పడి పండించిన మిర్చిని మార్కెట్లో 11 వేల నుండి 14 వేల రూపాయలు వరకు మాత్రమే కొనుగోలు జరుగుతుందని అన్నారు. ఇటు ధర లేక అటు పెట్టుబడులు తీరక రైతులు ఆత్మహత్య శరణ్యముల ఇబ్బంది పడుతుంటే మద్దతు ధర ప్రకటించి రైతు ఆత్మహత్య నుండి కాపాడటంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం చెందాయని విమర్శించారు. తక్షణం ఖమ్మంలో మిర్చి బోర్డు ఏర్పాటు చేయాలని. ప్రతి కింటాకు 25 వేల రూపాయలు మద్దతు ధర ప్రకటించాలని ప్రభుత్వంపై ఒత్తిడి పెంచేందుకు దశల వారి ఆందోళనలో భాగంగా సోమవారం కలెక్టరేట్ ముందు ధర్నాలు చేపట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు కరపటి సీతారాములు. జాటోత్ హరికిషన్. కల్తీ రామచంద్రు. నునావత్ వస్త్రం. భూక్య లక్ష్మణ్. నునావత్ చంద్రు. భూక్య రాంబాబు. తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల వాగ్దానాలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం

## -తెలంగాణ రైతు సంఘం
## రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి.సాగర్

నర్సంపేట, మార్చి 2, ప్రభాతవార్త

రాష్ట్రంలో రైతంగానికి ఎన్నికల మ్యానిఫెస్టోలో ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమవుతున్నదని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి.సాగర్‌లు అన్నారు. స్థానిక రామవరం, లక్నేపల్లిలో తెలంగాణ రైతు సంఘం జిల్లా కమిటీ సమావేశం సంఘం జిల్లా అధ్యక్షులు పుచ్చకాయల కృష్ణారెడ్డి అధ్యక్షతన జరిగింది. అనంతరం సాగర్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పట్ల రైతాంగంలో వ్యతిరేకత ప్రారంభమైందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన రూ.2లక్షల రుణమాఫీ పూర్తిగా అమలు కాలేదన్నారు. పంట రుణాలు అందరికీ పంపిణి చేయలేదు. రిజర్వు బ్యాంకు ఆదేశాల ప్రకారం 18 శాతం ఇవ్వాల్సిన పంట రుణాలు పది శాతం మాత్రమే ఇస్తున్నారన్నారు. రైతులు



వ్యవసాయ తరుణంలో ప్రైవేటు రుణాలపై ఆధారపడి అధిక వడ్డీలు చెల్లిస్తున్నారని, రుణ ప్రణాళికను ప్రకటించి బ్యాంకులు రైతులకు స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ ప్రకారం రుణాలు ఇవ్వాలి. వానాకాలం రైతు భరోసాను ఎగవేసే ప్రయత్నం చేస్తున్నదని, రైతు భరోసాను అందరికి రాలేదని అన్నారు. ధరణిలోని లోపాలను పరిష్కారం కాకపోవడంతో రైతులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. కాలయాపనను నివారించి భూమాత సమస్యలను తక్షణమే పరిష్కరించే దిశగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలి. ప్రకృతి వైపరిత్యాల పట్ల రాష్ట్రంలో ఏటా 6లక్షల ఎకరాల్లో పంటలు దెబ్బతింటున్నా యన్నారు. మూసివేసిన పత్తి కొనుగోలు కేంద్రాలను తెరవాలని అన్నారు. కౌలు రైతులకు ఇచ్చిన వాగ్ధానాలను అమలు చేయాలని కోరారు. ఈ సమావేశంలో తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి మూడు శోభన్, జిల్లా కార్యదర్శి ఈసంపెల్లి బాబు, జిల్లా కమిటీ సభ్యులు కట్కూరి శ్రీనివాస్‌రెడ్డి, ఎస్కే అన్వర్, పిండిరాములు, అక్కపెల్లి సుధాకర్, కే.వీరాచారి, లింగాల మల్లయ్య, ఉంద్రాతి వెంకన్న, శివ తదితరులు పాల్గొన్నారు.




కారేపల్లి, వైరా, కొణిజర్ల, ఏన్కూరు

## దేవాలయానికి దీపారాధన సామాగ్రి తరణ



కారేపల్లి మార్చి 2 ప్రభాతవార్త

కారేపల్లి గౌడ సంఘం ఆధ్వర్యంలో శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయానికి ఆదివారం దీపారాధన సామాగ్రి వితరణగా అందజేశారు. వస్తూరూపంగా నూతనంగా నిర్మించిన దేవాలయంలోనే నిత్య పూజా కార్యక్రమాలకై దీపారాధన కుందులు దీపారాధన నైవేద్య దీపం తాంబూలం ప్రసాదాల గిన్నె రాగి శంభు తీర్థప్రసాదాల గిన్నె శంభు గంట అగరవత్తుల స్టాండు శతగోపం రాగి చెంబు పూలు పండ్లు పూలదండలు అందజేశారు. స్వామివారికి 10 కాలాలపాటు ఉండాలని మంచి గౌరవంతో నిత్య పూజా కార్యక్రమాలలో ఉండాలని మనస్ఫూర్తిగా ఆలోచించి ఇవ్వడం జరిగిందని కమిటీ సభ్యులు తెలిపారు పూజా సామాగ్రిని శ్రీ శ వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయ కమిటీకి భారీ ప్రదర్శనతో ఊరేగింపుగా వచ్చి అందజేశారు ఈ కార్యక్రమంలో గౌడ సంఘ మండల అధ్యక్షులు పోలగాని శ్రీనివాసరావు కాళ్ల శ్రీనివాసరావు గడ్డమీద రామారావు తోడేటి రమేష్ ఆరేళ్ల రవి చీమల దారి సత్యం పాసిని నాగేశ్వరరావు బోర్ల వెంకన్న తాళ్లూరు కోటయ్య తాళ్లూరు సతీష్ నవీన్ సుబ్బయ్య పానుగంటి ఉపేందర్ శారద అచ్చమ్మ గాదే సుబ్బయ్య తాళ్లూరి సతీష్ సూరితదితరులు పాల్గొన్నారు.

## మాజీ స్పీకర్ ను ఘనంగా సన్మానించిన బీఆర్ఎస్ నాయకులు



కారేపల్లి మార్చి 2 ప్రభాతవార్త

బి ఆర్ఎస్ నేత మాజీ అసెంబ్లీ స్పీకర్ ఎమ్మెల్సీ మధుసూదనాచారిని సింగరేణి మండల బి ఆర్ఎస్ నేతలు ఆదివారం కారేపల్లి లో శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. సింగరేణి మండల కేంద్రంలో పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి విగ్రహ,ఆలయం ప్రారంభోత్సవానికి ఆదివారం హాజరయ్యారు ఆలయానికి విచ్చేసిన స్పీకర్కు కమిటీ నిర్వాహకులు ఘన స్వాగతం పలికారు ఆలయ పూజల్లో పాల్గొని తీర్థ ప్రసాదాలు తీసుకున్నారు అనంతరం ఉద్యమ నాయకులు జడల వెంకటేశ్వర్లు ఇంట్లో తేనేటి విందు విందుకు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ జిల్లా మైనారిటీ అధ్యక్షులు ఎస్.కె గౌసిద్దీన్, జడల వెంకటేశ్వర్లు డొంకిన రవీందర్ కామేపల్లి టిఆర్ఎస్ యూత్ అధ్యక్షుడు పుచ్చకాయల ఉదయ కిరణ్,గంగరబోయిన సత్యం తదితరులు పాల్గొన్నారు.



## మృతుడి కుటుంబానికి ఖిజీవనజ్యోతి సహకార సంఘుంఖి ఆర్థిక భరోసా..!

**శాయంపేట, మార్చి 2, ప్రభాతవార్త:**

శాయంపేట మండలం పత్తిపాక గ్రామానికి చెందిన నక్క ప్రశాంత్ గత కొంత కాలం ముందు, ఆత్మకూర్ మండలం గుండెప్పాడ్ గ్రామం సెల్ టవర్ వద్ద ద్విచక్ర వాహనం డివైడర్ ని డీక్కొని ప్రమాదవశాత్తు ప్రశాంత్



అక్కడికక్కడే మరణించడం జరిగింది. మృతుడు ప్రశాంత్ జీవన జ్యోతి పరస్పర సహకార సంఘ సభ్యుడు కావడం తో సంఘ సభ్యులు కలిసి మృతుడి కుటుంబానికి ఆసరాగా 42వేలు ఆర్థిక సహాయం అందించారు. ఈ జీవనజ్యోతి పరస్పర సహాయ సహకార సంఘం, ఇతర సహాయక సహకార సంఘాలకు ఆదర్శంగా నిలుస్తుందని పలువురు హర్షం వ్యక్తం చేస్తూ, ప్రశంసిస్తున్నారు. ఈ కార్యక్రమంలో జీవనజ్యోతి సహాయ సహకార సంఘ అధ్యక్షులు బుర్రి మహేందర్, ఉపాధ్యక్షులు గజ్జి మహేందర్, ప్రధాన కార్యదర్శి గజ్జి సురేందర్, కార్యదర్శి గజ్జి రమేష్, కోశాధికారి గుమ్మడి రమేష్, సంఘ సభ్యులు గజ్జి సమ్మయ్య, గజ్జి శ్రీను, తుడుం భాస్కర్, గజ్జి రాజు (డిష్) అర్షం కిషన్, పోతుగంటి రమేష్, కత్తి మల్లయ్య, నగేష్ పాల్గొన్నారు.


## ప్రొసీడింగ్స్ ఒక చోట పనులు మరోచోట

**కాసుల కక్కుర్తి తో ఏఈ చామత్కార ఆ?**

**పనులు పెట్టిన కాలానిలో వసూళ్ల దాందా.**

**హసన్ పర్తి, మార్చి 02, ప్రభాతవార్త.**

గ్రేటర్ వరంగల్ పరిధిలోని 66వ డివిజన్ హసన్ పర్తి లో చేపట్టిన సి సి రోడ్స్ పనులు అస్తవ్యస్తంగా జరుగుతున్నాయ్యని, సంబంధిత ఏఈ, కార్పొరేటర్, కాంట్రాక్టర్ లు కుమ్మక్కై, పనులు సాంక్షన్ అయినా ప్రదేశం లో కాకుండా, ఎవరు డబ్బులు ఇస్తే వారి కాలానిలో పనులు చేపడుతున్నాట్లు తీవ్రమైన ఆరోపణలు వెళువేతుతున్నాయి. పనులు సాంక్షన్ అయినా ప్రదేశంలో ఏదో ఒక్క కారణం చెప్పి కాలనీ వాసులను, ఒప్పించి, అక్కడి పనులను, కాసులు ఇచ్చినా కాలనీ లోనికి మార్చి పనులు చేస్తున్నాట్లు డివిజన్ ప్రజలు బహిర్గతంగానే చర్చించుకుంటున్నారు. శనివారం స్థానిక సినిమా హాల్ సమీపంలో రెండు గల్లీలో కంకర కుప్పలు, పోయాల్సి ఉండగా, అందుకు సంబంధిత పనులు మొదలైనాయి. కాసులు ముట్టిన గల్లీలో పూర్తి స్థాయి లో కంకర కుప్పలు పోయగా, కాసులు ముట్టని గల్లీలో రెండు కంకర కుప్పలు పోసి వదిలేశారు. దింతో భయబ్రాతులకు గురైన కాలానివాసులు సంబందిత ఏఈ కి ఎన్ని సార్లు ఫోన్ చేసిన ఫోన్ ఎత్తకపోవడంతో సూపర్ వైజార్ తో కాలానివాసులు మాట్లాడితే, నేను ఏఈ సార్ తో మాట్లాడి చెప్పుతానని ఫోన్ పెట్టేశాడు. అనంతరం కాలానివాసులు డివిజన్ కార్పొరేటర్ తో మాట్లాడితే, నేను ఓ ఫంక్షన్ లో ఉన్నాను, సంబందిత కాట్రాక్టర్ తో మాట్లాడి చెప్పుతాను అని ఫోన్ పెట్టేసినట్లు కాలానివాసులు ఆవేదనను వ్యక్తం చేశారు. దింతో మనస్థాపానికి గురైనా కాలానివాసులు ఎంతో కొంత అప్పచెప్పుటకు సిద్దమైనట్లు వారు పేర్కొన్నట్లు తెలిపారు. ఇంత జరుగుతున్న వర్ధన్నపేట ఎమ్ ఎల్ ఏ కె. ఆర్. నాగరాజు పట్టించుకోకపోవడం బాధాకరమణి కాలాని వాసులు తమ ఆవేదనను వ్యక్తం చేస్తున్నారు. ఇ ప్పటికైనా ఉన్నత అధికారులు స్పందించి సదరు ఏఈ, కాంట్రాక్టర్ లపై చర్యలు తీసుకోవాలని కాలనీ వాసులు కోరుకొంటున్నారు.





## మృతుడి కుటుంబానికి మార్నేని పరామర్శ

**ఐనవోలు, ప్రభాతవార్త**



మండల కేంద్రానికి చెందిన బరిగెల ఏలియా అనారోగ్యంతో మృతి చెం దారు. ఈ విషయం తెలుసుకున్న తెలంగాణ రాష్ట్ర కోఆపరేటివ్ అపెక్స్ బ్యాంక్ చైర్మన్ మార్నేని రవీందర్ రావు ఆదివారం సంఘటన స్థలానికి చేరుకుని మృతుడి పార్థివ దేహానికి నివాళులర్పించారు. మృ తుడి కుటుంబ సభ్యులను పరా మర్శించి ఓదార్చారు. ఈ పరమ ర్శలో వారి వెంట మండల నాయ కులు మునిగల సమ్మయ్య, రహీం పాషా, బా బు, మరుపట్ల దేవదాస్, బరిగల భాస్కర్, నరేష్, డబ్బా శ్రీను ఉన్నారు.

## చిన్నారిని ఆశీర్వదించిన ...

**తహరాపూర్ మాజీ సర్పంచ్ రేణుకుంట్ల సదయ్య.**



**శాయంపేట, మార్చి 2, ప్రభాతవార్త:**

శాయంపేట మండలం తహరాపూర్ గ్రామానికి చెందిన గోనెల రాజు కుమార్తె ఖిహర్షితఖి కర్ణ వేద కార్యక్రమానికి హాజరై చిన్నారిని దీవించిన తహారాపూర్ మాజీ సర్పంచ్ రేణుకుంట్ల సదయ్య. వీరితోపాటు బిఆర్ఎస్ యువజన నాయకులు కొమ్ముల నాని, మామునూరి రాజయ్య, కుక్కల రామ్మూర్తి, గోనెల నాగరాజు పాల్గొన్నారు.

## మహిళాపీజీ కళాశాలలో అంతర్జాతీయ మహిళాదినోత్సవ వేడుకలు

**ఎడ్యుకేషన్ కేయూ, మార్చి 2 ప్రభాతవార్త :**

యూనివర్సిటీ మహిళా పీజీ కళాశాలలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఆదివారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగాఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్ కాకతీయ యూనివర్సిటీ సీనియర్ సిటిజన్స్ ట్రిబ్యునల్ కోర్టు మెంబర్ డాక్టర్ అనితారెడ్డి విచ్చేసి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ మహిళా సాధికారత అంటే మహిళలు తమ ఆలోచనల్ని ఆచరణలో పెట్టగలగడం అని లింగ సమానత్వం సాధించినప్పుడే మెరుగైన సమాజం ఆవిష్కరించబడుతుందని, మహిళలు ఆత్మవిశ్వాసం తో ముందుకు సాగాలని వ్యక్తిగతంగా సాధించలేనిదంటూ ఏదీ లేదని విద్యార్థినిలను చైతన్య పరిచారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జి.మధుశ్రీ మాట్లాడుతూ మహిళా సాధికారత అంటే ఒక మహిళా తన జీవితంలో ఎంచుకున్న రంగంలో, చదువులో కానీ కుటుంబంలోగానీ క్రియాశీలక అంశాల్లో తనంతట తాను నిర్ణయం తీసుకోగల స్థాయికి ఎదగడం అని అన్నారు. మహిళాదినోత్సవం పురస్కరించుకొని నిర్వహించిన సాంస్కృతిక వతృత్వ పోటీలలో గెలుపొందిన విద్యార్థినిలకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు డాక్టర్ కే.భాగ్యలక్ష్మి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ కే.కవిత, డాక్టర్ ఏ.రవీందర్, డాక్టర్ రాజేందర్, డాక్టర్ వి.నాగరాజు డాక్టర్ జి.కవిత, డాక్టర్ గుగులోత్ కవిత డాక్టర్ రామ్మోహన్, అన్నపూర్ణ, డాక్టర్ ప్రీతి, ఆర్. రాజేంద్రప్రసాద్, రజినికుమార్, డాక్టర్ సురేష్, డాక్టర్ సుజాత, డాక్టర్ సంధ్య, డాక్టర్ వి కుమారస్వామి, బోధ నేతర సిబ్బంది కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.






## గాదే సత్యం కు నివాళులు అర్పించిన ఎమ్మెల్యే

**సత్తుపల్లి మార్చి 2 ప్రభాతవార్త :**

సత్తుపల్లి నియోజకవర్గ సీనియర్ రాజకీయ నాయకులు మాజీ సొసైటీ చైర్మన్ మాజీ జెడ్పిటిసి గాదే సత్యం అనారోగ్యంతో చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందారు. ఈ సమాచారం తెలుసుకున్న ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానంద్ రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ ఏఎంసీ చైర్మన్ దోమ ఆనంద్ బాబులు సత్తుపల్లిలోని కాకర్లపల్లి రోడ్ లో నివాసం గృహం కెళ్ళి గాదే సత్యం చిత్రపటానికి ఆదివారం పూలమాలు వేసి నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఎమ్మెల్యే దంపతులు వారి కుటుంబానికిసానుభూతి తెలిపారు. వారి వెంట టౌన్ కాంగ్రెస్ అధ్యక్షులు గాదే చెన్నారావు వెల్ది జగన్మోహన్రావు మానుకోట ప్రసాద్ తదితర పార్టీ కార్యకర్తలు నాయకులు పాల్గొన్న వారిలో ఉన్నారు.



## నూతన వధూవరులను ఆశీర్వదించిన సండ్ర

**కల్లూరు, మార్చి 02, ప్రభాతవార్త**

కల్లూరు మండలం వెన్నవల్లి గ్రామానికి చెందిన పాశం చిన్న కృష్ణ,



శేషమ్మ దంపతుల కుమారుడు హనుమంతరావు, లక్ష్మి ప్రశాంతి వివాహ శుభకార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. అలాగే అదే గ్రామానికి చెందిన మత్తి సత్యం కుమారుడు, బీఆర్ఎస్ సోషల్ మీడియా మత్తి కృష్ణకాంత్ వివాహ శుభ కార్యక్రమానికి హాజరై ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మాజీ జట్పిటిసి కట్టా అజయ్‌కుమార్, బీఆర్ఎస్ పార్టీ పెనుబల్లి మండల అధ్యక్షుడు కనగాల వెంకట్రావు, ఉప్పు సుబ్బారావు, ఎం. తిరుపతిరావు, మత్తి సత్యం, పోచారం సొసైటీ చైర్మన్ నర్వనేని అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

## సాగర్ కాలువలో జారిపడి వ్యక్తి గల్లంతు

**కల్లూరు, మార్చి 02, ప్రభాతవార్త**



మండల పరిధిలోని పెద్దకోరుకొండి గ్రామానికి చెందిన గూడూరు శ్రీమన్నారాయణరెడ్డి (35) డబల్ బెడ్రూం ఎదురుగా గల సాగర్ కాలువలో స్నానం చేస్తుండగా ప్రమాదవ శాత్తు కాలు జారిపడటంతో గల్లంతయ్యాడు. నీటి ప్రభావం వేగంగా ఉండటంతో కొట్టుకుపోయాడు. జారిపోయిన స్థలంలో తన చెప్పులు, బట్టలు, సెల్‌ఫోన్ ఉన్నాయని సమాచారం. పుర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# నేటి మిర్చి రైతుల ధర్నాను జయప్రదం చేయండి



*నేలకొండపల్లి, మార్చి 2 ప్రభాతవార్త:*

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే మిర్చి బోర్డును ఏర్పాటు చేసి రైతులను ఆదుకోవాలని కోరుతూ ఈ నెల 3వ తేదీన ఖమ్మం కలక్టరేట్ వద్ద తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో జరప తలపెట్టిన మహధర్నాను జయప్రదం చేయాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర నాయకుడు గుడవర్తి నాగేశ్వరరావు పిలుపు నిచ్చారు. ఆదివారం ముజ్జుగూడెం, అనాసాగరం గ్రామాలలో రైతులు ఏర్పాటు చేసుకున్న మిర్చి కల్లాలను తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో రైతు నాయకుల బృందం వెళ్ళి పరిశీలించారు. రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను వారు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా గుడవర్తి నాగేశ్వరరావు మాట్లాడుతూ ఈ ఏడాది మిర్చి పంట సాగు చేసిన రైతులకు చీడపీడల ఉధృతి వలన తీవ్ర నష్టం వాటిల్లిందని ఆయన చెప్పారు. ఫలితంగా మిర్చి పంట దిగుబడులు పూర్తిగా తగ్గిపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆయన చెప్పారు. అరకొరగా పండిన మిర్చి పంటను మార్కెట్‌లో వ్యాపారులు మద్దతు ధరలు చెల్లించకుండా అనేక కొర్రీలు పెట్టి రైతులను నిలువునా దోచుకుంటున్నారని ఆయన ఆయనఆరోపించారు. ఒక వైపు పంటల దిగుబడులు తగ్గడానికి తోడు పండిన పంటకు సైతం సరైన గిట్టుబాటు ధరలు లేకపోవడంతో చేసిన అప్పులు తీర్చలేక రైతులు తీవ్ర మానసిక వేదనకు గురై ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని ఆయన చెప్పారు. రైతులు ఎవ్వరు ఆత్మహత్యలకు పాల్పడవద్దని, పంటల గిట్టుబాటు ధరల కోసం ప్రభుత్వం పై ఒత్తిడి పెంచేందుకు ఉద్యమాలు చేపట్టాలని ఆయన అన్నారు. రైతులు పండించిన మిర్చి పంటను ప్రభుత్వరంగ స ంస్థలైన నాఫెడ్, మార్క్‌ఫెడ్ ద్వారా ప్రభుత్వం కొనుగోలు చేయాలని, తక్షణమే మిర్చి బోర్డు ఏర్పాటు చేసి మిర్చి పంట క్వింటాకు రూ.25వేలు మద్దతు ధర చెల్లించాలని ఆయన డిమాండ్ చేసారు. ఈ సమస్యల సాధన కోసం సోమవారం ఖమ్మం జిల్లా కలక్టరేట్ వద్ద జరుగున్న మహధర్నాలో రైతులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం నాయకులు మార్తి కొండలరావు, ఎడ్ల తిరుపారావు, దండా సూర్యనారాయణ, దండా సత్యనారాయణ, దండా సైదారావు, నూకల కృష్ణయ్య, దండా హనుమంతరావు, మిర్చి రైతులు ఏటుకూరి రమేష్, సిరికొండ వీరయ్య, మన్నె శ్రీనివాసరావు, దండా శివ తదితరులు పాల్గొన్నారు.




నేలకొండపల్లి, ఖమ్మం రూరల్, కూసుమంచి, తిరుమలాయపాలెం

# నాచేపల్లి ఉచిత కంటి వైద్య శిబిరం విజయవంతం

## -200 మందికి కంటి వైద్య పరీక్షలు చేసిన వైద్యులు

*నేలకొండపల్లి, మార్చి 2 ప్రభాతవార్త:*

భక్తరామదాసు సర్వీస్ సొసైటీ ఆధ్వర్యంలో లయన్ కంటి ఆసుపత్రి వైరా వారి సహకారంతో ఆదివారం నాచేపల్లి గ్రామం నందు నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిభిరం సంపూర్ణంగా విజయవంతమైంది. గ్రామం లోని జెడ్పీహెచ్ఎస్ పాఠశాల నందు ఏర్పాటు చేసిన ఉచిత కంటి వైద్య శిభిరంను భక్తరామదాసు సర్వీస్ సొసైటీ అధ్యక్షుడు ఏటుకూరి వెంకటరామారావు ప్రారంభించారు. ఈ వైద్య శిభిరంలో కంటి సమస్యలతో బాధపడే రోగులు 200 మందికి కంటి వైద్యులు పరీక్షలు నిర్వహించారు. అలాగే, 42 మందికి కంటి శస్త్ర చికిత్సలు చేయాలని లయన్ కంటి ఆసుపత్రి వైద్యులు రవీంద్ర, శ్యామ్ సూచించారు. ఈ సందర్భంగా



భక్తరామదాసు సర్వీస్ సొసైటీ అధ్యక్షుడు ఏటుకూరి వెంకటరామారావు మాట్లాడుతూ భక్తరామదాసు సర్వీస్ సొసైటీ ఆధ్వర్యంలో చేపడుతున్న సేవలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని ఆయన చెప్పారు. గత కొన్నేళ్ళుగా సర్వీస్ సొసైటీ ఆధ్వర్యంలో పేద విద్యార్ధులను ఆర్ధికంగా ఆదుకోవడమే కాక, వృద్ధులను ఆదుకోవడం, క్రీడలు, వ్యాసరచన, ప్రతిభా సామర్ధ్యాల పోటీలు, ఇతర సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రోత్సహించడం చేస్తున్నట్లు ఆయన చెప్పారు. భవిష్యత్‌లో మరిన్ని కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో భక్తరామదాసు సర్వీస్ సొసైటీ ప్రధాన కార్యదర్శి గెల్లా వెంకటరమణగుప్తా, కోశాధికారి దండా రవీంద్రబాబు, క్యాంప్ చైర్మన్ గెల్లా జగన్‌మోహన్‌రావు, కోచైర్మన్ వెల్లంపల్లి శ్రీనివాసరావు, సభ్యులు కొత్త రమేష్, కనపర్తి కోటేశ్వరరావు, నంచర్ల దేవిప్రసాదు, కొత్త వేణుబాబు, దేవరశెట్టి లక్ష్మణరావు, ఓరుగంటి నారాయణరావు, వాసం లక్ష్మయ్య, యలమద్ది లెనిన్ , బోనగిరి యుగంధర్, రాయల రమేష్, మందడి వెంకటేశ్వరరావు, ఎర్ర సైదయ్య, వల్లంచెట్ల భాస్కరరావు, పొన్నగాని శ్రీనివాస రావు, కొంగర నారాయణరావు, చీట్ల భాస్కర్‌రెడ్డి, భవనాసి దుర్గారావు, రేలా నర్సింహరెడ్డి, షేక్.ఖాసింసాహెబ్ తదితరులు పాల్గొన్నారు.

# మెడిసన్‌లో సీటు పొందిన పేద విద్యార్ధికి ఆర్ధిక సహాయం



*నేలకొండపల్లి, మార్చి 2 ప్రభాతవార్త:*

సుర్దేపల్లి గ్రామంకు చెందిన పేద విద్యార్ధి మాతంగి శ్రీపతి మెడిసన్‌లో సీటు సాధించాడు. సదరు పేద విద్యార్ధి మాతంగి శ్రీపతికి ఆదివారం నాచేపల్లి గ్రామం నందు భక్తరామదాసు సర్వీస్ సొసైటీ ఆధ్వర్యంలో రూ.5వేలు ఆర్ధిక సహాయంను అందచేసారు. అలాగే, సభ్యులు గడిపూడి వెంకటేశ్వరరావు రూ.10వేలు, దేవరశెట్టి లక్ష్మణరావు రూ.5వేలు ఆర్ధిక సహాయం అందచేసారు. అలాగే, మరికొంత మంది దాతలు విద్యార్ధి మాతంగి శ్రీపతికి ఆర్ధిక సహాయం అందచేసారు. ఈ సందర్భంగా భక్తరామదాసు సర్వీస్ సొసైటీ అధ్యక్షుడు ఏటుకూరి వెంకటరామారావు మాట్లాడుతూ తమ సంస్ద ద్వారా పేద విద్యార్ధులను ఆదుకోవడమే కాక, అనేక సేవా కార్యక్రమాలను చేపడుతున్నట్లు ఆయన చెప్పారు. రానున్న రోజులలో మరిన్ని సేవా కార్యక్రమాలు విస్తృతంగా చేపట్టనున్నట్లు ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో భక్తరామదాసు సర్వీస్ సొసైటీ ప్రధాన కార్యదర్శి గెల్లా వెంకటరమణగుప్తా, కోశాధికారి దండా రవీంద్రబాబు, క్యాంప్ చైర్మన్ గెల్లా జగన్‌మోహన్‌రావు, కోచైర్మన్ వెల్లంపల్లి శ్రీనివాసరావు, సభ్యులు కొత్త రమేష్, కనపర్తి కోటేశ్వరరావు, నంచర్ల దేవిప్రసాదు, కొత్త వేణుబాబు, దేవరశెట్టి లక్ష్మణరావు, ఓరుగంటి నారాయణరావు, వాసం లక్ష్మయ్య, యలమద్ది లెనిన్ , బోనగిరి యుగంధర్, రాయల రమేష్, మందడి వెంకటేశ్వరరావు, ఎర్ర సైదయ్య, వల్లంచెట్ల భాస్కరరావు, పొన్నగాని శ్రీనివాసరావు, కొంగర నారాయణరావు, చీట్ల భాస్కర్‌రెడ్డి, భవనాసి దుర్గారావు, రేలా నర్సింహరెడ్డి, షేక్.ఖాసింసాహెబ్ తదితరులు పాల్గొన్నారు.

# టిడిపి సభ్యత్వ నమోదులో జిల్లాలో కామేపల్లికి ద్వితీయ స్ధానం

*కామేపల్లి, మార్చి 2 ప్రభాతవార్త:*

తెలంగాణ రాష్ట్రంలో స్ధానిక సంస్ధ ఎన్నికలలో టీడీపీ ప్రత్యేకంగా పోటీ చేయనున్నట్లు ఆ పార్టీ జిల్లా నాయకులు పుచ్చకాయల సత్యనారాయణ స్పష్టం చేశారు.కామేపల్లి మండలం తాళ్ళగూడెం గ్రామంలో ఆదివారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ... టీడీపీ సభ్యత నమోదులో కామేపల్లి మండలం ఖమ్మం జిల్లాలో 2వ స్ధానంలో నిలిచిందన్నారు.స్వచ్ఛందంగా టీడీపీ కార్యకర్తలు రూ.100లు చెల్లించి సభ్యత్వం తీసుకున్నారని అన్నారు.తెలంగాణ రాష్ట్రంలో టీడీపీని బలోపేతం చేసేందుకు జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు ప్రత్యేకంగా కృషి చేస్తున్నట్లు తెలిపారు.గ్రామ స్ధాయిలో కార్యకర్తలు పదిలంగా ఉన్నారని నాయకులు తమ స్వార్ధం కోసం వేరే పార్టీలకు చేరేతే తప్ప కార్యకర్తలు నిస్వార్ధంతో పని చేస్తున్నారని అన్నారు.ప్రతి కార్యకర్త బలంగా ఉండే గ్రామంలో ప్రజా సమస్యలపై పోరాటం చేయాలని కోరారు.ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి టీడీపీ కార్యకర్తల త్యాగం తెలుసునని అన్నారు.మండల వ్యాప్తంగా గ్రామ కమిటీలను ఏర్పాటు చేసి మండల కమిటీని ప్రకటిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో కార్యకర్తలు,ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# మాజీ మంత్రి వెంకట్‌రెడ్డి వర్ధంతిని విజయవంతం చేయండి

*కామేపల్లి, మార్చి 2 ప్రభాతవార్త:*



దివంగత నేత,ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ మంత్రి రామ్‌రెడ్డి వెంకట్‌రెడ్డి 9వ,వర్ధంతి కార్యక్రమంను కామేపల్లి మండలం కొత్తలింగాల క్రాస్‌రోడ్డులో ఈ నెల 4న ఉదయం 10గంటలకు వెంకట్‌రెడ్డి విగ్రహం వద్ద మండల కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు మండల కాంగ్రెస్ అధ్యక్షులు గింజల నర్సింహారెడ్డి ఆదివారం తెలిపారు. జిల్లా,నియోజకవర్గ,మండల కాంగ్రెస్ నాయకులు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు, యువజన, మహిళా కాంగ్రెస్ నాయకులు, అనుబంధ సంఘాల బాధ్యులు, గ్రామ శాఖల అధ్యక్షులు భారీ సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్, ఇల్లందు శాసన సభ్యులు కోరం కనకయ్య, తెలంగాణ రాష్ట్ర అగ్రికల్చర్ కమిషన్ డైరెక్టర్ రామ్‌రెడ్డి గోపాల్‌రెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పువాళ్ళ దుర్గాప్రసాద్ ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రసంగిస్తారని తెలిపారు.

# సంక్షేమ పథకాలను ప్రచారం చేయాలి

*నడిగూడెం, మార్చి 2, ప్రభాతవార్త:*

రాష్ట్ర ప్రభుత్వము ప్రవేశపెట్టి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను గ్రామాల్లో విస్తృతంగా ప్రచారం చేయాలని యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గుండు మహేందర్ గౌడ్ కోరారు. ఆదివారం మండలంలోని ఈకే పేట గ్రామంలో ,తండాలో యూత్ కాంగ్రెస్ కార్యకర్తల సమావేశంలో నూతన గ్రామ శాఖ కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.

# చూపరులను ఆకట్టుకుంటున్న విరగ బూసిన మామిడి పూత



*నేలకొండపల్లి, మార్చి 2 ప్రభాతవార్త:*

నేలకొండపల్లి టూ కూసుమంచి రోడ్డు లోని మూటాపురం గ్రామం వద్ద ఆర్‌అండ్‌బి రహదారి ప్రక్కన గల మామిడి చెట్టు పూత విగరబూసి చూపరులకు కంటికి ఇంపుగా కనిపిస్తోంది. దీంతో రహదారి వెంట వెళ్ళే ప్రయాణీకులు, పాచారుల మనసు దోచేస్తోంది. ఆపై మామిడి చెట్టు వద్దకు వెళ్ళి వారు సెల్ఫీలు తీసుకుంటూ తెగ సంబరపడి పోతుండటాన్ని ఆదివారం స్ధానిక 'ప్రభతవార్త' దృష్టిలో పడటంతో కెమేరా క్లిక్ మనిపించింది.

# ఓవర్‌లోడ్ విద్యుత్ కష్టాలు తీరేదెన్నడో...

**- వినియోగదారుల కోసం సమ్మర్ యాక్షన్ ప్లాన్..?**

**- బహుళ అంతస్తుల యజమానులు కనీసం 25 కేవీ విద్యుత్ వాహకాన్ని ఏర్పాటు చేసుకోవాలి**

**- సీఎండీ చెప్తున్నా పెడచెవిన పెడుతున్న విద్యుత్ అధికారులు**

కొత్తగూడెం, మార్చి 2 - ప్రభాతవార్త:

రానున్నది వేసవి కాలం... విద్యుత్‌కు డిమాండ్ ఎక్కువగా ఉండే సమయం అది. ప్రతీ ఒక్కరూ విద్యుత్ లేకపోతే ఇళ్లల్లో ఉండలేని రోజులు. ప్రజలకు నాణ్యమైన విద్యుత్ సరఫరా అందించేందుకు, ప్రజలకు ఓవర్‌లోడ్ సమస్య తలెత్తకుండా చూసుకోవాలని ఇప్పటికే ఎన్‌పీడీసీఎల్ సీఎండీ ఆదేశాలు జారీ చేసినా కానీ కిందిస్థాయి అధికారులు ఆచరణలో మాత్రం అమలు చేయడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఈ వేసవిలో కూడా విద్యుత్ ఓవర్‌లోడ్ సమస్య భరించాల్సిందేనా అంటూ ప్రశ్నిస్తున్నారు. ఎన్‌పీడీసీఎల్ సీఎండీ ఆధ్వర్యంలో ప్రజలకు ఎటువంటి విద్యుత్ ఆటంకాలు కలగకుండా ఓవర్‌లోడ్ సమస్యను అధిగమిస్తున్నామని అధికారులు చెప్తున్నా కానీ ఆచరణలో మాత్రం ఎక్కడా కనిపించడం లేదు. రానున్న వేసవిలో ప్రజలు ఇబ్బందులు పడకుండా ఉండేందుకు ముందస్తు చర్యలు తీసుకోవడంలో ప్రజా సుఖమే తమ సుఖమని చెప్పడం తప్ప చేయడం లేదంటూ ఆరోపిస్తున్నారు. విద్యుత్‌శాఖలో కిందిస్థాయి అధికారుల తీరుతో ఎక్కడ వేసిన గొంగళి అక్కడే... అక్కడే అన్నట్లుగా ఉన్నది. సమ్మర్ యాక్షన్ ప్లాన్ వినియోగదారులకు చేరడం లేదని పలువురు



చెప్పుకుంటున్నారు.

### - ఓవర్‌లోడ్ సమస్య ఇక తీరదా..?

ఎన్‌పిడిసిఎల్ సిఎండి ఆధ్వర్యంలో ప్రజలకు ఇటువంటి విద్యుత్ ఆటంకాలు కలుగకుండా ఓవర్ లోడ్ సమస్యను అధిగమించేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులు చెప్తున్నా కానీ కిందిస్థాయి అధికారులు, సిబ్బంది ఆ దిశగా చర్యలు తీసుకోవడం లేదంటూ పలువురు చెప్తున్నారు. ప్రజల కోసం శ్రమిస్తున్నామని, నాణ్యమైన విద్యుత్‌ను అందిస్తున్నామని చెప్తున్నారే కానీ అది కార్యరూపం దాల్చడం లేదు. ఏదైనా ఏరియాలో ఓవర్‌లోడ్ సమస్య ఉందంటే అక్కడ ఖచ్చితంగా అధనంగా ట్రాన్స్‌ఫార్మర్‌ను ఏర్పాటు చేసి ఆసమస్యను పరిష్కరించాల్సిన అధికారులు ఆ దిశగా ఆలోచించడం లేదని, ఓవర్‌లోడ్ సమస్యతో తాము మరింత ఇబ్బందుల పడుతున్నామని ప్రజలు చెప్తున్నారు.

### - సమ్మర్ యాక్షన్ ప్లాన్ ఏది...?

సమ్మర్ యాక్షన్ ప్లాన్‌లో భాగంగా 100 కెవిఎ, 160 కెవిఎ విద్యుత్ వాహనం ఓవర్ లోడ్ ప్రాంతాలను గుర్తించి అక్కడ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. దానికి భిన్నంగా జిల్లా ఎంపీడీసీఎల్ విభాగం చేస్తుందని, ఎక్కడైతే నూతన బహుళ అంతస్తు కట్టడాలు గుర్తించి వారికి ఈ సమ్మర్ యాక్షన్ ప్లాన్ పెడుతున్నారు. దీని వలన ప్రజాధనం గండి కొడుతున్నారని చెప్పకనే చెప్పవచ్చు. బహులాంతస్తుల యజమానులు కనీసం వారు 25 కేవి విద్యుత్ వాహకాన్ని ఏర్పాటు చేసుకోలి, ఇలా ఏర్పాటు చేసుకోవడం వలన ప్రభుత్వానికి సుమారు రెండు లక్షల 50 వేల నుండి మూడు లక్షల 20వేల వరకు ఆదాయం చేరుతుంది. అదేవిధంగా వ్యవసాయ విద్యుత్ వాహకాలను ఏర్పాటు చేయడం వల్ల సదరు రైతుకు సుమారు 60 నుండి 80 వేల వరకు సబ్సిడీ వస్తుంది. అధికారులు మాత్రం వారి స్వలాభం కోసం అటు దేశానికి వెన్నెముకగా నిలిచే రైతులకు మేలు చేయకుండా పట్టణాలలో సంస్థకు వచ్చే ఆదాయాన్ని ఏర్పాటు చేయకుండా వారి జేబులో నింపుకుంటున్నారని విశ్లేషకులు భావిస్తున్నారు. ఇక్కడ గమనించినట్లయితే ఏ ఒక్క అధికారి అయినా వారి నెలవారి జీతాన్ని వారి అకౌంట్ నుండి తీసుకొని కొన్ని సంవత్సరాలయింది అంటూ వారిపై ఐటి శాఖ గుర్తించాల్సిన అవసరం ఎంత ఉంది. ఇటువంటి అధికారులు సంస్థను కాపాడుకోవాల్సిన అవసరం ఎంతో ఉందని రాబోయే తరానికి డిస్ట్రిబ్యూషన్ సంస్థలు చరిత్రలో ఉండకూడదని, వారసత్వంలో కొనసాగితే ఎంతో బాగుంటుందని విద్యావేత్తలు కోరుకుంటున్నారు.

## ఎమ్మెల్సీ బల్మూర్‌ను కలిసిన అడపా

తల్లాడ, మార్చి 02, ప్రభాతవార్త

ఎన్‌ఎస్‌యూఐ రాష్ట్ర మాజీ



అధ్యక్షులు, ఎమ్మెల్సి బల్మూర్ వెంకట్‌ను యువజన విభాగం నాయకులు అడపా అనిల్ చౌదరి కలిశారు. ఈ సందర్భంగా ఆయన్ను సన్మానించి, నియోజకవర్గంలో యువతకు కాంగ్రెస్ పార్టీలో అవకాశం కల్పించేలా చొరవ చూపాలని కోరారు.

## త్రివేణి ప్రాంగణంలో ఫన్ పెస్ట్ ఫెస్టివల్



లక్ష్మీదేవిపల్లి, మార్చి 2 - ప్రభాతవార్త:

స్థానిక లక్ష్మీదేవిపల్లిలో గల త్రివేణి సరస్వతి క్యాంపస్ వేదికగా ఫన్ పెస్ట్ ఉత్సవంలా విద్యార్థుల నృత్య కళారూపాలతో, ఆనందోత్సాహాలతో తల్లిదండ్రుల సందడితో కళకళలాడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన డాక్టర్ ఎం. సుకృత (డిప్యూటీ డి .ఎం .హెచ్ .ఓ కొత్తగూడెం), చాతకొండ 6వ బెటాలియన్ కమాండెంట్ ఏ. అంజయ్యవిద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ... విద్యా, విజ్ఞానంతో పాటు సంస్కృతిక కార్యక్రమాలు విద్యార్థులలో దాగి ఉన్న శక్తి సామర్థ్యాలను వెలికితీయడానికి దోహదపడతాయని ఇలాంటి కార్యక్రమాలు అభినందనీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో త్రివేణి కృష్ణవేణి విద్యాసంస్థల డైరెక్టర్లు డాక్టర్ .జి. వీరేంద్ర చౌదరి, జి జగదీష్, మాచవరపు కోటేశ్వరరావు, సి ఆర్ ఓ కాట్రగడ్డ మురళీకృష్ణ, ప్రిన్సిపల్స్ వై.వి. సురేష్, శ్రీనివాస్ సింగ్, సౌజన్య మరియు ఫాతిమా పాల్గొన్నారు.

## ఉరేసుకొని రిటైర్డ్ ఎస్ఐ ఆత్మహత్య

లక్ష్మీదేవిపల్లి, మార్చి 2 - ప్రభాతవార్త:



3 టౌన్ ఎస్ఐ గా పనిచేసి రిటైర్డ్ అయిన ఖాజా మొహినుద్దీన్ (65) ఆదివారం ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండలం లోని ఎదురుగడ్డ గ్రామంలో చోటుచేసుకుంది ఇందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి.. త్రీ టౌన్ ఎస్ఐ గా పని చేస్తూ. గత కొన్ని నెలల క్రితం రిటైర్డ్ అయిన ఖాజా ఎదురు గడ్డలో నివసిస్తున్నాడు. ఐతే భార్య అనారోగ్యము.. పిల్లలు సెటిల్ కావట్లేదు. అనే మనోవేదనకు గురై ఖాజా ఆదివారం తన ఇంటి వద్దనే చీరతో ఉరేసుకుని మృతి చెందినట్లు ఎస్ఐ రమణారెడ్డి తెలిపారు. ఖాజా కి అమ్మాయి అబ్బాయి ఉన్నారు. విషం తెలుసుకున్న డి.ఎస్.పి అబ్దుల్ రెహమాన్. సీఐ శ్రీనివాసరావు అక్కడికి చేరుకొని హృదయాన్ని పోస్టుమార్టం నిర్వహించి కుటుంబ సభ్యులకు అప్పగించారు.. ఈ సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు

# ప్రతి ఒక్కరూ దివ్యకారుణ్య తత్వాన్ని పెంపొందించుకోవాలి

**- కర్నూలు బిషప్ గోరంట్ల జ్యానేష్ . -లోక రక్షకుని బోధనలు నవవసంతాన్ని నింపుతాయి...**

**-ఖమ్మం మేత్రాసనం బిషప్ డాక్టర్ సగిలి ప్రకాష్. -కరుణగిరి పుణ్యక్షేత్ర వేడుకల్లో ఇద్దరు బిషప్ ల ఆధ్యాత్మిక ప్రసంగాలు.**

**-ముగింపు వేడుకలకు రెండు తెలుగు రాష్ట్రాల నుంచి భారీగా హాజరైన భక్తజన సందోహం.**

ఖమ్మం కల్చరల్ మార్చి 2 ప్రభాతవార్త:

సమాజంలో ప్రతి ఒక్కరూ దివ్య కారుణ్య తత్వాన్ని పెంపొందించుకోవాలని కర్నూలు బిషప్ జ్యానేష్ పిలుపునిచ్చారు. ఖమ్మం మేత్రాసనం బిషప్ డాక్టర్ సగిలి ప్రకాష్ సారథ్యంలో కరుణగిరి డైరెక్టర్ ఫాదర్ మ్యాత్యూవర ప్రసాద్





రాజు పర్యవేక్షణలో ఆదివారం కరుణగిరి ప్రాంగణంలో కరుణగిరి పుణ్యక్షేత్ర యాత్ర మహోత్సవముల ముగింపు వేడుకలకు కర్నూలు బిషప్ జ్యానేష్ ముఖ్యఅతిథిగా పాల్గొని ఆధ్యాత్మిక ప్రసంగాన్ని అందించారు. ఈ సందర్భంగా కర్నూలు బిషప్ జ్యానేష్ తమ సందేశంలో సమాజంలో మనుషులంతా తమ తోటి వారి పట్ల కరుణ, శాంతితో మెలగాలని కోరారు. ఏసుప్రభు చూపిన మార్గం ప్రతి ఒక్కరిని విశిష్ట మానవులుగా తీర్చిదిద్దుతుందని పేర్కొన్నారు. ఏసుప్రభు ఎన్నెన్నో శ్రమలను అనుభవించి లోకంలో సన్మార్గం వెల్లివిరియడానికి అహర్నిశలు నిర్వహించిన కృషి ఫలితంగా సజ్జన మనస్తత్వం పెరిగిందని



తెలిపారు. ఖమ్మం మేత్రారాసనం బిషప్ డాక్టర్ సగిలి ప్రకాష్ మాట్లాడుతూ లోక రక్షకుని బోధనలు నవవసంతాన్ని నింపుతున్నాయని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరి జీవనగమనంలో కరుణామయుని అచంచల కారుణ్యతత్వం ఉన్నత స్థితిలో నిలుపుతుందని తెలిపారు. కారుణ్య



నాధుని ప్రాంగణంలో పుణ్యక్షేత్ర ఉత్సవాల్లో విశ్వాసం, ఆధ్యాత్మికత వెల్లి విరిసిందని అన్నారు. కరుణగిరి వేడుకల్లో నాలుగు రోజులుగా వేలాది మంది భక్తులు పుణ్యక్షేత్రం పట్ల తమ అచంచల విశ్వాసానికి ప్రతిబింబించారని వివరించారు. కరుణగిరి డైరెక్టర్ ఫాదర్ మ్యాత్యూవరప్రసాద్ రాజు మాట్లాడుతూ దశాబ్దాల కాలంగా కరుణగిరి ఉత్సవాలకు మహోన్నతమైన స్థానం ఉందని, ఈ వేడుకల్లో రెండు తెలుగు రాష్ట్రాల నుంచి అత్యధిక సంఖ్యలో భక్తులు పాల్గొనడం కరుణగిరి క్షేత్ర మహత్యాన్ని తెలియజేస్తుందన్నారు. పండుగ సమిష్టి దివ్య బలి పూజ అనంతరం కర్నూలు బిషప్ జ్యానేష్ ను ఖమ్మం మేత్రాసనం బిషప్



డాక్టర్ సగిలి ప్రకాష్, కరుణగిరి డైరెక్టర్ ఫాదర్ మ్యాత్యూవరప్రసాద్ రాజు, విజె శౌరి, ప్రోక్రాటర్ సూరేపల్లి ఐజాక్, చాన్సలర్ జర్సీస్ , మత గురువులు గజమాలతో, శాలువాలతో ఘనంగా సత్కరించారు. కరుణగిరి ప్రాంగణంలో గత నాలుగు రోజులుగా నిర్వహిస్తున్న కరుణగిరి పుణ్యక్షేత్ర యాత్ర మహోత్సవములు ఆదివారంతో ముగిశాయి. ఈ వేడుకల్లో వివిధ పాఠశాలల విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు అందరినీ అలరించాయి. పురుషులకు, మహిళలకు నిర్వహించిన కోలాట పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశారు.

## ఘనంగా మాజీ స్పకర్ శ్రీపాదరావు జయంతి వేడుకలు

మహబూబాబాద్ టౌన్,మార్చి2,ప్రభాతవార్త:

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ శాసనసభ మాజీ స్పీకర్ దుద్దిళ్ల శ్రీపాదరావు 88వ జయంతి వేడుకలను ఆదివారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. డిఎస్పి తిరుపతిరావు వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. వారి వెంట పోలీస్ సిబ్బంది ఉన్నారు.